

నవతెలంగాణ

1

జయశంకర్ భూపాలపల్లి-ములుగు

బుధవారం జనవరి 01, 2025

న్యూ ఇయర్ ప్రశాంతంగా జరుపుకోవాలి

కాటారం సీఐ నాగార్జున రావు



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండల ప్రజలు, యువత నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని కాటారం సీఐ నాగార్జున రావు సూచించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన, అతిగా మద్యంతాగి గొడవలకు పాల్పడ్డ చట్ట పరంగా చర్యలు తీసుకుంటుమన్నారు. నూతన సం వత్సరం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలకు పోలీస్ శాఖ ఎలాంటి అను మతులు ఇవ్వలే దని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదన్నారు. వేడుకల్లో డీజేలు, మద్యం తాగి వాహనాలను ఓవర్ స్పీడ్గా నడపడం నిషేధమన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ఇతరు లకు ఇబ్బంది కలుగకుండా జరుపుకుంటూ, పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.



విద్యుత్ ప్రవేటీకరణను మానుకోవాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రెటరీ మోత్కూరి కోటి, జిల్లా ప్రెసిడెంట్ కోసరి భాస్కర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

చండీగర్, యూపీ రాష్ట్రాల్లో విద్యుత్ ప్రైవేటీకరణను మానుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రెటరీ మోత్కూరి కోటి జిల్లా అధ్యక్షుడు కోసరి భాస్కర్ అన్నారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రెటరీ మోత్కూరి కోటి జిల్లా ప్రెసిడెంట్ కోసరి భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ సెక్షన్ రేపాక సబ్‌స్టేషన్, జంగేడు సబ్ స్టేషన్ నుండి యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. చండీగర్ యూపీ విద్యుత్ ప్రవేటీకరణ వ్యతిరేకంగా పోరాడుతున్న ఆయా రాష్ట్రాల ఉద్యోగులకు మద్దతుగా నిరసన తెలిపారు. భవిష్యత్తులో చండీగఢ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ప్రైవేటీకరణ ఆపకుంటే తెలంగాణ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియం ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికుల ను ఏకం చేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీయుఈఈయు(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కోసారి భాస్కర్, ట్రెజరర్ ఎండి అంకుషావలి, ఉద్యోగులు, కార్మికులు, రైతు సంఘం నాయకులు, ఆటో సంఘం నాయకులు, జిల్లా నుండి విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతూకు ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. 2025కొత్త సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను జనవరి 25 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు క్యాతరాజు సతీష్,గోనెల తిరుపతి, పీక రవి, యాకుబ్ పాషా, కాంతారావు,రాజేష్,కృష్ణ, పొనగంటి లావణ్య, రజిత, శ్రీలత, సంధ్య వాసం రజిత,తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెట్టి మహేందర్ తండ్రి జట్టి రాజయ్య మృతితి చెందారు. మంగళవారం వారి అంతిమ యాత్రలో టేకుమట్ల మాజీ జెడ్పిటిసి లిపులి తిరుపతి రెడ్డిపాల్గొని మీతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోతే రాజమౌళి, మాజీ సర్పంచ్ మారం రామిరెడ్డి, భాస్కర్, గ్రామశాఖ అధ్యక్షులు బండారి మల్లయ్య, జెట్టి చంద్రయ్య, వేషాల విష్ణు, గజ్జి శ్రీనివాస్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రామాలయంలో లక్ష తులసి అర్చన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం గ్రామంలో కాలేశ్వరం ముక్తేశ్వర ఆలయ అనుబంధం శ్రీ రామాలయంలో లక్ష తులసి అర్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 4వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించే లక్ష తులసి అర్చన కార్యక్రమంలో పాల్గొనే వారు జనవరి మూడో తేదీన 2116 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. దాతలకు శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఉపాధ్యా యులను నియమించాలి

నవతెలంగాణ-చిట్యాల



రాష్ట్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలల్లో ఉపాధ్యాయులు లేక గత 25 రోజుల నుండి విద్యార్థులు సిలబస్ నష్టపోతున్నారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ నగర కార్యదర్శి బుర్ర అబిజ్ఞా గౌడ్ ఆధ్వర్యంలో విద్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 25 రోజులుగా ఉపాధ్యాయుని లేరన్నారు. పాఠాలు జరగక విద్యార్థినిలు సిలబస్ నష్టపోతున్నారని అన్నారు. వాళ్లను పట్టించుకోనే వారే కరువయ్యారని ఆరోపించారు. పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు న్యాయం జరగాలంటే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరం సరికొత్త ఆనందాలను, అంతులేని ఐశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆయు,ఆరోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మార్పును తీసుకువచ్చేలా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో ప్రజల పక్షాన ఉంటూ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. 2025వ సంవత్సరంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గం ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నామన్నారు.

ప్రధానోపాధ్యాయునిపై భక్తి పేరుతో దాడి చేయడం ఆటవిక చర్య

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రధానోపాధ్యాయుడి పై భక్తి పేరుతో దాడి చేయడం ఆటవిక చర్య అని తక్షణమే బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ అన్నారు. రంగా రెడ్డి జిల్లా తుక్కుగూడలోని పాఠశాలలో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిని మాలలో ఉన్న విద్యార్థిని తాకాడని భక్తి పేరుతో కాళు మొక్కించడం దుర్మార్గమని, తక్షణమే అధికారులు స్పందించి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి కేంద్రంలో నిరసన తెలియజేశారు. జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ మాట్లాడుతూ.... విద్యాలయాలు సెక్యులర్, జ్ఞానాన్ని అందించే ప్రదేశాలు గా ఉండాలని అన్నారు. విద్యాలయాలలోకి కుల,మత భావాలు ప్రవేశించకుండా అందరూ సమానమనె భావజాలాన్ని ప్రోత్సహించాలన్నారు. ఇట్లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా ఇలాంటి సంఘటనలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రధానోపాధ్యాయుని చేత కాళ్లు మొక్కించడం అతని ఆత్మగౌరవాన్ని, వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమేనని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆ పాఠశాలను సందర్శించి ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూరి శ్రీధర్, మహేష్, రాకేష్, మహేందర్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి సేవలు మరువలేనివి

అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-గణపురం





గత 22 సంవత్సరాలుగా మండలంలో పంచాయతీ కార్యదర్శిగా, ఇన్చార్జి ఎంపీఓగా ప్రస్తుతం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ మంగళవారం ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న చింతలపూడి హరిచంద్ర రెడ్డి సేవలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో జరిగిన హరి చంద్రారెడ్డి ఉద్యోగ పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని అందరివాడిలా ఉండటం వల్లే ఒకే మండలంలో ఇన్ని సంవత్సరాలుగా, ప్రజలు ప్రజాప్రతినిధులు, ఉద్యోగస్తులు, ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు ఉండటం వారి నిబద్ధతకు నిదర్శనం అని కొనియాడారు. జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ఉమ్మల్ల విజేందర్, ముక్కెర హేమంత్, నవీన్, సాయిని రమేష్ కుమార్, గౌతమి, నాగమణి, చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, ముత్యాల రాజయ్య,తాజా మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూధన్ రావు, మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న దంపతులు, నాయకులు విడిదినేని అశోక్,పిన్నింటి మాధవరావు,చెన్నూరి మధుకర్, బైరగోని తిరుపతి గౌడ్, ముదురుకోళ్ల విద్యాసాగర్, సూరినేని సంపత్ రావు,అయితు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వివిధ రూట్ల ద్వారా 150 ట్రిప్పులకు పైగా నడిపిస్తున్నం

టీజిఎస్ ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయ భాను

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లా ప్రజలకు టిజిఎస్ఆర్టిసి మెరుగైన సేవలు అందిస్తుందనీ,ములుగు నుండి హనుమకొండకు ప్రతి పది నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్సు, అర్ధ గంట ఒకటి ఎక్ప్రెస్ బస్సులు నడిపిస్తున్నామని టీజిఎస్ ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయ భాను తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూములుగు బస్టాండ్ నుండి ప్రతి పది నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్సు హన్మకొండకు ఉందన్నారు. అలాగే ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రతి అర్ధగంటకు హనుమకొండకు ఒక బస్సు కలదన్నారు. ములుగు నుండి హైదరాబాదుకు ఉదయం 10:40, 11:50,12-30 రాత్రి 9:45, 10:35, 10:45, 10:50,11:45, ములుగు నుండి పస్రా ద్వారా ఏటూరునాగారంకు ప్రతి అర్ధగంటకు ఒక బస్సు కలదన్నారు. ములుగు కేంద్రం నుండి నర్సంపేట కు ప్రతి గంటకు ఒక పల్లె వెలుగు బస్సు కలదనీ, ములుగు నుండి పరకాల వైపుకు ప్రతి గంటకు ఒక పల్లెవెలుగు బస్సు ఉందన్నారు. అదేవిధంగా ములుగు నుండి రాజమండ్రి, విశాఖపట్నం వైపుకు ఉదయం 7:40 సాయంత్రం 4:15 , 6:15 అలాగే ములుగు నుండి మణుగూరు గుంటూరు వైపుకు ఉదయం 6:45 తిరిగి సాయంత్రం 5:15 , 9: 15 నిమిషాలకు సూపర్ లగ్జరీ బస్సు కలదన్నారు. ములుగు నుండి భద్రాచలం వైపుకు ఉదయం 10:15, మధ్యాహ్నం 3:15, నిమిషాలకు ఎక్స్‌ప్రెస్ బస్సు కలదని తెలిపారు. ములుగు నుండి మేడారం ఉదయం 7:40, 11:00, మధ్యాహ్నం 1:50, 2:50, రాత్రి 9:55, ములుగు నుండి మేడారం, గుండాల , బయ్యాక్కపేట, పొట్లాపూర్ , అంకన్నగూడెం, ములుగు వెంకటాపురం, మంగపేట , తుపాకులగూడెం, వెంకటాపురం (ఈఎస్ఆర్), తిమ్మంపేట ద్వారా నీలాద్రి పేట, బుచ్చంపేట, నరసింహసాగర్ వైపునకు బస్సులను వివిధ రూట్ల ద్వారా 150 ట్రిప్పులకు పైగా నడుపుతున్నట్టు ఆయన తెలిపారు.

మతతత్వ రాజ్యం దేశానికే అతి పెద్ద విపత్తు

మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామమూర్తి

నవతెలంగాణ - ములుగు



మతతత్వ రాజ్యం ఏర్పడితే అది దేశానికి అతి పెద్ద విపత్తు అని మాలమ హానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామమూర్తి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంకు మాలమహానాడు సీనియర్ నాయకులు బొగం కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పూల మాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిది గా పసుల రాంమూర్తి హాజరై మాట్లాడారు. బీజేపీ పరిపాలన లో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు అబద్రత భావంతో బతుకుతున్నారని అన్నారు. దళిత టీచర్ ను అయ్యప్పలు రంగారెడ్డి జిల్లాలో కాళ్ళు మొక్కించుకోవడం సిగ్గుమాలిన చర్య అన్నారు రాజ్యాంగం మార్చే కుట్ర జరుగుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ క్రిమిలేయర్ రిజర్వేషన్ తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. బీజేపీ కి బహుజన ప్రజలు తగిన రీతిలో గుణ పాఠం చెప్పాలన్నారు. మోడీ ప్రభుత్వం అంబేద్కర్ మీద ప్రేమ ఉంటే కేంద్ర హోం మినిస్టర్ అమిత్‌షాను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో బీజేపీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం దేశ వ్యాప్తంగా తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా బి ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత గోస్కుల రాంబాబు, మాజీ ఎంపిటిసి బీట్ల కొమురయ్య, జెట్టి శంకర్, బందెల సమ్మయ్య, బందెల వెంకటేశ్వర్లు, మాడె అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో దంపతులు మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కుటుంబంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భాదతో ఇబ్బందులు తట్టుకోలేక భూపాలపల్లి మండలం కమలాపూర్ మంజూనాయక్ తండాలో బానోత్ చందన దేవేందర్ దంపతులు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కమలపూర్ మంజు నాయక్ తండాకు చెందిన నానోతు చందన దేవెందర్ ఆర్థిక సమస్యలు తట్టుకోలేక డిసెంబర్ 6న చందన గడ్డి మందు సేవించింది. ఎంజీఎంలో 24 రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఈ తరుణంతో భర్త దేవేందర్ మనోవేదనకు గురై డిసెంబర్ 20న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి ఆర్థిక ఇబ్బందులు, అప్పులు ఎక్కువై మనోవేదనతో ఇద్దరు బలవర్మరణం చెందారు. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా ఒకరు తొమ్మిదవ తరగతి, రెండవ కుమారుడు 6వ తరగతి చదువు తున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాదలుగా మిగిలారు. ఆడిపాడేవయస్సులో వారికి ఇంత పెద్ద కష్టం వచ్చెనని గ్రామస్తులంతా దు:కృసాగరంతో ఉన్నారు. భూమి జాగ లేని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరి పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అత్యధిక శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్

నవతెలంగాణ - ములుగు



కులగణన ఆధారంగా రానున్న స్థానిక ఎన్నికల్లో బిసి'లకు అత్యధిక శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రోఫెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో మంగళవారం మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్, మేనిఫెస్టో లో తెలిపిన ప్రకారం, అలాగే కులగణన ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధికంగా రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపుర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, పండు ముదిరాజ్, రఘు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ ముఖ్య నాయకుల సమావేశం

ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - ములుగు



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన మంగళవారం జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ హాజరై పలు కమిటీలను ప్రకటించి నియామక పత్రాలు అందించారు. స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు కే. శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కొడారి గణేష్ యాదవ్, గోవిందరావుపేట మండల అధికార ప్రతినిధి కొండి రమేష్ తదితరులు పాల్గొని నూతనంగా నియామకమైన సభ్యులను అభినందించారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విషయంలో తమకు అండగా ఉంటూ సలహా సహకారాలు అందిస్తున్న ములుగు జిల్లా ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం తనకు సాధ్యమైనంతవరకు బాధితుల తరపున పిలిస్తే పలుకుతానని హామీ ఇచ్చారు. జిల్లా సంయుక్త కార్యదర్శిగా దేవీరెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా ఎనబోతుల రాజు, ప్రధాన కార్యదర్శిగా వెలిశోజు లతాసాగర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా వంగరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా యలగందుల వెంకటేశ్వరరావు, ములుగు మండల ఉపాధ్యక్షులుగా బుద్దె మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా కోడిపాక మహేందర్, ప్రచార కార్యదర్శిగా మర్రికుక్కల రాజు, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎస్కె ఒమర్ షేక్‌ను ఎన్నుకున్నారు.

ప్రపంచ దేశాలకు దేశ సాంకేతికత సవాల్

భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి, కో కన్వీనర్ నద్దునూరి రమేష్

నవతెలంగాణ - ములుగు



భారతదేశంలో శాస్త్రీయ విద్యా విధానం ఎంత గొప్పదంటే ఈరోజు దేశం లోని ఇస్రో సాంకేతిక రాకెట్ సంస్థ స్పెండెక్స్ మిషన్ ఇన్ స్పేస్ డాకింగ్ అనే రాకెట్లను ప్రయోగించి ప్రపంచ దేశాలకు భారతదేశం సాంకేతికతను సవాల్ విసిరిందని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి, కో కన్వీనర్ నద్దునూరి రమేష్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవంతో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. భారతదేశంలోని యువత శాస్త్రీయ విధానం వైపు ఆలోచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా అంబేద్కర్ భవన్, విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మా దిగ, ఎండీ అహ్మద్ పాషా, మాజీ సర్పంచ్ కాసిందిపేట, ఓరుగంటి అనిల్, మాదారపు రాజు, అల్వాల రాజకుమార్, సామర్ల నరేష్, బొచ్చు సమ్మయ్య, ఎండి మౌలానా, రత్నం ప్రవీణ్, కలవల రవీందర్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

తహశీల్దార్ కార్యాలయంలో ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-వరంగల్

దేవాదాయ గ్రామకంఠ ప్రభుత్వ భూముల ఇండ్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎం) రామన్నపేట కరీమాబాద్, కాశిబుగ్గ, ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీమాబాద్, రామన్నపేట ఏరియా కార్యదర్శి సింగారపు బాబు మాట్లాడుతూ దేవాదాయ గ్రామకంఠ ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 29వ డివిజన్ రామన్నపేటలో రఘునాథ్‌కాలనీ, ఓఎస్ నగర్, పోతన నగర్ కాలనీలలో నిరుపేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఇండ్లు వేసుకొని జీవిస్తురని, ఇప్పటికే 26 ఏళ్ల అవుతున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం గుడిసెవాసులకు మోస పూరిత హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని,రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తామని,బీజేపీ ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలను ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేవాదాయ భూమిలో ఇండ్లు వేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి రెవెన్యూ ద్వారా ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోతన నగర్ గ్రామకంఠభూమిలో ఇండ్లు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. లేకుంటే గుడిసెవాసులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు అరూరి కుమార్, కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండీ బషీర్, ఏరియా సభ్యులు చెవుల శ్రీనివాస్, విజయ్, కొళ్లోజు రమేష్, ఎండీ షమీం, గాలయ్య, కెకె, రమేష్, పులిమాటి శివ, వీరస్వామి, యాదగిరి, శ్రీనివాస్, రేణుక, బత్తుల చరమంద చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తండాల అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

పత్తినాయక్ తండా ఘటనపై ఖండన

నవతెలంగాణ-నర్సంపేట

పత్తినాయక్‌తండా గ్రామపంచాయతీని అమీనాబాద్ గ్రామంలో విలీనం చేయడం అర్థ రహితమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలంలోని పత్రినాయక్ తండాను అమినాబాద్ గ్రామపంచాయతీలో విలీనం చేయడం పట్ల వ్యతిరేకించిన తండావాసులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నట్లు పెద్ది తెలిపారు. తండావాసుల ఆత్మగౌరవం, స్వయం ప్రతిపత్తిని కల్పించాలనే ఉద్దేశంతో నాడు కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో 76నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు అయ్యాయని గుర్తు చేశారు. తండాలకు రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదనీ, వివిద దశల్లో ఉన్న రోడ్డు పనులను వెనక్కి పంపి తండాల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు. ఎమ్మెల్యే సొంత గ్రామంలో పతినాయక్ తండాను విలీనం చేయాలనుకోవడం తండావాసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అవుతుందన్నారు. తండా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా బయట వారిని తీసుకువచ్చి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామసభ అనేది గ్రామస్తులు, గ్రామ సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించా లన్నారు. గిరిజనేతర, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల సమక్షం వారి అభిప్రాయాన్ని తండావాసులపై రుద్దటాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికారులు, పోలీసులను అడ్డు పెట్టుకుని గ్రామస్తుల సమ్మతి లేకుండా గ్రామసభ నిర్వహించాలనుకోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. గిరిజనుల స్వయం పాలనలో బతకడం ఎమ్మెల్యే మాధవరెడ్డికి ఇష్టం లేదని, మిగిలిన 76తండా,గ్రామపంచాయతీలను విలీనం చేసి గిరిజనులకు స్వయంపాలనను దూరం చేసే కుట్రలో భాగమే నేటి సంఘటన దుయ్యబట్టారు. వెంటనే విలీనం ప్రక్రియ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరంగా న్యాయపోరాటం చేయాల్సి వస్తుంది హెచ్చరించారు.

సమర్థవంతంగా సానిటేషన్ నిర్వహణ జరగాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

6వ వార్డులో మోడల్ శానిటేషన్ నిర్వహణ

నవతెలంగాణ-వరంగల్

సమర్థవంతంగా సానిటేషన్ నిర్వహణ జరగాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సానిటేషన్ విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 6వ డివిజన్‌ను మోడల్ సానిటేషన్ డివిజన్‌గా ఎంపిక చేసిట్లు తెలిపారు. ఈ డివిజన్‌లో సమగ్ర సానిటేషన్ నిర్వహణ చేపట్టడానికి డివిజన్‌లో ప్రతి ఇంటి నుంచి 100శాతం చెత్త సేకరణ జరగాలని తడిపొడి చెత్తను వేరుగా అందించడానికి వీలుగా డివిజన్‌లోని కుటుంబాలకు బల్దియా తరపున రెండు చెత్త డబ్బాలు అందించాలన్నారు. స్వచ్ఛ ఆటోలకు రోడ్ మ్యాప్ రూపొందించాలని, బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసి టెండర్లు పిలవాలని, స్వచ్ఛ ఆటో లలో తడి పొడి చెత్తను వేరుగా ఉంచడానికి వీలుగా కంపార్ట్మెంట్ లు ఉండేలా చూడాలని అన్నారు. పొడి చెత్తను డిఆర్‌సీసీలకు తరలించడం, మిగిలిన వ్యర్థాలను ఐటిసికి పంపించేలా చూడాలని తెలిపారు. పాఠశాలలు ఎన్‌జీఓల సహకారంతో చెత్త నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై ప్రజల్లో చైతన్యం అవసరం అన్నారు. మోడల్ వార్డులో శానిటేషన్ చేపట్టే క్రమంలో స్వయం సహాయక బీందాలు ఆర్‌పిల సహకారంతో వారం రోజుల ముందు నుండే కరపత్రాలు బ్యానర్ల ద్వారా ప్రజల్లో శానిటేషన్ ప్రాధాన్యతను తెలియజేసి స్వచ్ఛందంగా ప్రజలను భాగస్వాములను చేయాలని అన్నారు. దశల వారిగా డివిజన్‌లో శానిటేషన్ పక్కా గా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సొంతూరులో తిరుబాటు

అమీనాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం

నవతెలంగాణ-చెన్నారావుపేట

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంతూరులో ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. మంగళవారం పత్తినాయక్‌తండాను అమీనాబాద్ గ్రామంలో విలీనం కోసం మండల అధికారులు గ్రామసభను ఏర్పాటు చేశారు. దీంతో కొందరు పత్తినాయక్ తండావాసులు తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని, కొందరు రాజకీయ నాయకులు కావాలనే గ్రామాన్ని అమీనాబాద్ గ్రామంలో విలీనం చేయాలని చూస్తున్నారని అధికారులను అడ్డుకోవడంతో కొద్దిసేపు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వెంటనే చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి సిబ్బందితో కలిసి ఎలాంటి గొడవలు జరగకుండా చేదరగొట్టారు. రెండు గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని ఎస్సై రాజేష్‌రెడ్డి కోరారు.

శాయంపేట విలేకరి తిలక్‌బాబు మృతి పట్ల 'నవతెలంగాణ' సంతాపం

నవతెలంగాణ-వరంగల్

నవతెలంగాణ వరంగల్ రీజియన్ శాయంపేట రిపోర్టర్ బాల్నేని తిలక్‌బాబు మృతి పట్ల నవతెలంగాణ దినపత్రిక సీజీఎం పి.పభాకర్, ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. తిలక్‌బాబు మొదట ప్రజాశక్తి, ఆ తర్వాత నవ తెలంగాణలోనూ విలేకరిగా ప్రస్తానాన్ని 17ఏళ్లుగా కొనసాగిస్తూ పత్రిక పట్ల కమిట్‌మెంట్‌తో పని చేశారని, పత్రికాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో బోర్డు సభ్యులు ఆర్ రమేష్, వేణుమాధవరావు, జనరల్ మేనేజర్లు వెంకటేష్, నరేందర్‌రెడ్డి ఉన్నారు.



పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన 'తిలక్‌బాబు'

'నవతెలంగాణ'తో 18ఏండ్ల అనుబంధం
మృధుస్వభావి, సేవాగుణంతో పలువురి మన్ననలు
ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందడం దిగ్భ్రాంతికరం..
తిలక్‌బాబుకు పత్రికా యాజమాన్యం, వరంగల్ రీజియన్ సిబ్బంది, పలు జర్నలిస్టు సంఘాలు, తోటి విలేకర్ల ఘన నివాళి





నవతెలంగాణ-వరంగల్

సీనియర్ జర్నలిస్ట్, టీడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లాశాఖ కోశాధికారి, నవతెంగాణ దినపత్రిక శాయంపేట మండల విలేకరి బాల్నే తిలక్‌బాబు(52) సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మృతపట్ల నవతెలంగాణ పత్రిక యాజమాన్యం, ఎడిటర్, రాష్ట్ర బాధ్యులు, వరంగల్ రీజియన్ సిబ్బంది, తోటి జర్నలిస్టులతో పాటు పలు జర్నలిస్టు సంఘాల నేతలు తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అని, తిలక్‌బాబు కుటుంటీకులకు సంతాపం తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. తిలక్‌బాబు అకాల మరణం బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజె(ఐజేయు), టీయూడబ్ల్యూజే(143) నాయకులు అన్నారు. మంగళవారం తెల్లవారుజామున శాయంపేట గ్రామంలోని తిలక్ స్వగహంలో పలు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన నాయకులు అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 15సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు తన కలంతో నికార్సైన వార్తలు రాసి పేద ప్రజలకు అండగా ఉండేవాడని అన్నారు. దురదష్టావశాత్తు గుండెపోటుతో మరణించడం, అతని కుటుంబానికి తీరనిలోటు అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తిలక్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషం (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి, నవతెలంగాణ వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాగర్, టీయూడబ్ల్యూజే-143 రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, డెస్క్ జర్నలిస్టు సోమ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు తిలక్ మతి బాధాకరం : సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ జర్నలిస్ట్ తిలక్ మరణం బాధాకరమని, ఆయన కుటుంబానికి సీపీఐ(ఎం) ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నదని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శాయంపేటలోని జర్నలిస్టు తిలక్ స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, డి తిరుపతి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే నవతెలంగాణ వరంగల్ జిల్లా రీజియన్ మేనేజర్ బోయిని పల్లి దేవేందర్‌రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయప్రతినిధి బొక్క దయాసాగర్, వరంగల్ డెస్క్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... వత్తి కోసం నమ్మకంగా పనిచేసి ప్రజల హదయాల్లో నిలిచాడని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగు లోకి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కషి చేసిన తిలక్ మరణం బాధాకరమని తెలిపారు. అనంతరం బొక్క దయసాగర్ మాట్లాడుతూ ప్రజాశక్తి నవతెలంగాణ పత్రికలో 18 ఏండ్లుగా రిపోర్టర్‌గా కొనసాగారని అన్నారు. విధుల్లో అత్యంత చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. తిలక్ మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. నవతెలంగాణ రిపోర్టర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఇన్ చార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రేగర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఘన నివాళి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు, వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణుప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్, శాయంపేట మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ తదితరులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తిలక్‌బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి





సీపీఐ(ఎం)భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు

తిలక్‌బాబు మరణం 'నవతెలంగాణ'కు తీరని లోటు

వరంగల్ రీజనల్ మేనేజర్ దేవేందర్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



హనుమకొండ జిల్లా శాయంపేట మండల సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ బాబు గుండెపోటుతో మరణించడం విషాదకరమని, అయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. మంగళవారం నవతెలంగాణ వరంగల్ రీజినల్ మేనేజర్ బి. దేవేందర్ రావుతో కలిసి శాయంపేట మండల కేంద్రంలోని తిలక్‌బాబు నివాసంలో అయన మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... జర్నలిస్టుగా తిలక్ బాబు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సమాజంలో అన్ని కోణాల్లో అనేక వార్తలు రాసి కీర్తి గడించారని కొనియాడారు. ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. వరంగల్ రీజినల్ మేనేజర్ దేవేందర్ రావు మాట్లాడుతూ.. బాల్నె తిలక్‌బాబు 20 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజాశక్తి పేపర్ నుండి కొనసాగుతూ... నేడు నవతెలంగాణలో మానవీయ కోణాల్లో వార్తలు రాస్తూ ప్రజలు, పాఠకుల మన్నలను పొందాడని గుర్తు చేశారు. ఆయన మరణం మండల ప్రజలతోపాటు నవతెలంగాణ పత్రికకు తీరని లోటు అన్నారు. ఒక నిస్వార్థమైన విలేకరిని కోల్పోవడం బాధాకరమన్నారు. నవతెలంగాణ భూపాలపల్లి స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, భూపాలపల్లి ములుగు జిల్లాల ఏడివిటీలు ప్రభాకర్, గౌస్ పాషా, నర్సంపేట రిపోర్టర్ అశోక్, పరకాల రిపోర్టర్ రమేష్, గణపురం రిపోర్టర్ దూలం కుమారస్వామి, రేగొండ రిపోర్టర్ ఎండి రహీం పాషా, చిట్యాల రిపోర్టర్ వెల్దండి సత్యనారాయణ, భూపాలపల్లి సర్క్యులేషన్ ఇన్చార్జి రంగారావు, భూపాలపల్లి మాజీ ఏ డివిటి ఇన్చార్జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అమరవీరుల స్ఫూర్తి భవిష్యత్ తరాలకు పునాది

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్

నవతెలంగాణ -నర్సంపేట

విద్యార్థి అమరవీరుల స్ఫూర్తి భవిష్యత్తుకు పునాది అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నర్సంపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ముందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ జెండా ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్ మాట్లాడారు. విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో నిరంతరం విద్యార్థుల సమస్యల గురించి అలుపెరగని పోరాటాలు విజయాలు సాధించిందన్నారు.ఈ పోరాటంలో చాలామంది విద్యార్థి నాయకులను కోల్పోయినప్పటికీ అనేక నిర్బంధాలు ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై మాపై అనేక కేసులు, నిర్బంధాలు, ఒత్తిడీలు తెచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎన్ఈపీ-2020పై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా ఇప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఫలితంగా అనేక విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పర్వతగిరి : విద్యార్థి ఉద్యమ పోరాటాలకు వేగు చుక్క ఎస్ఎఫ్ఐ ఒక్కటేనని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, గౌతమ్, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండ : విద్యారంగ సమస్యల పోరాటానికై వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రశాంత్ సంఘం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వి.రాజేష్, వంశీ, గణేష్, మాచందర్, అంజనేయులు, నరేష్, ప్రసన్న, స్వప్న, పావని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ వద్ద ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యుత్ ప్రైవేటీకరణ చేయడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగా కార్మికులు పోరాడాలని సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ పిలుపునిచ్చారు. విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం కరీమాబాద్ సబ్‌స్టేషన్ వద్ద సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, అందులో భాగంగానే విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కంలను ప్రైవేట్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాలలో దొడ్డిదారిన స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా విద్యుత్ ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని, పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్‌లను గంపగుత్తగా ఔట్‌సోర్సింగ్ చేయమని ఆదేశించినట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్లు అమలు సహా అన్ని రకాల కాంట్రాక్టులు ఆదానికే కట్టబెట్టారని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి మహబూబ్ పాషా, గణిపాక ఓదెలు, ఎండి ఇస్మాయిల్, రతన్ గౌడ్, రాఘవరెడ్డి, జుబేదా, జహీదా, మాదాసు దివ్య యాకమ్మ, ఎండి యాకూబ్ పాషా మన్సూర్, యాకమ్మ, సూరయ్య జహీద, స్వరూప, పెంటయ్య, విమల సబ్ స్టేషన్ కార్మికులు కష్ణయ్య, రహమత్, భద్రయ్య రాము, తదితరులు పాల్గొన్నారు.





'రమేష్‌నాయక్‌కు సన్మానం'

నవతెలంగాణ-సంగెం

కాకతీయ యూనివర్సిటీ చరిత్ర విభాగం పీహెచ్డీ విద్యార్థి గుగులోతు రమేష్‌నాయక్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా గిరిజన సంఘం నేతలు యూనివర్సిటీలో మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నేతలు పలువురు మాట్లాడారు. సంగెం మండలంలోని ఎల్గూర్‌స్టేషన్ తండాలో జన్మించిన రమేష్‌నాయక్ అత్యంత ప్రతిష్టాత్మక కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందడం సంతోషకరమన్నారు. గిరిజన యువత రమేష్ నాయక్‌ను ఆదర్శంగా తీసుకొని చదువులో ముందు వరుసలో ఉండాలని తెలిపారు. ఎంతో కష్టనష్టాలకు ఓర్చి డాక్టరేట్ పూర్తి చేసిన రమేష్ నాయక్ ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ తన పీహెచ్డీ పూర్తయిన సందర్భంగా గిరిజన నేతలు సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. యువకులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ గిరిజన నాయకులు డాక్టర్ భూక్యా దేవేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, గుగులోత్ రాజునాయక్, అంగోత్ వినోద్ నాయక్, డాక్టర్ వెంకట్ నాయక్, డాక్టర్ దేవేందర్, భూక్యా రమేష్‌నాయక్, మాలోత్.వెంకట్ నాయక్,రమేష్ నాయక్, ఆలోజి నాయక్, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.



రెండు గ్రామాల మధ్య చిచ్చుపెట్టొద్దు

బీఆర్ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్

వతెలంగాణ-చెన్నారావుపేట

అమీనబాద్, పత్తినాయక్ గ్రామాల మధ్య చిచ్చుపెట్టొద్దని బీఆర్ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు దూర దృష్టితో ఆలోచించి తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. గిరిజనుల ఆత్మగౌరవంగా ఏర్పడిన తండాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాజకీయ కుట్రతో పత్తినాయక్ తండాను అమినాబాద్ గ్రామంలో విలినం చేయాలనుకునే ప్రతిపాదనలను అమీనాబాద్, పత్తి నాయక్‌తండా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. అభివద్దే లక్ష్యంగా తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించిన గత ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిందన్నారు. రాజకీయ కుట్రతో వ్యక్తిగత స్వార్థం కోసం తండాలను విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ పిఎసిఎస్ ఛైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, మేడి రాజకుమార్, పల్లకొండ తిరుపతి,గుండెబోయిన రమేష్,ఎర్ర రాజిరెడ్డి, అన్న రమేష్, అమ్మ రవి, గోవింద్ సంపత్, ఎల్లయ్య పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పర్వతగిరి ఎస్సై ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

నూతన సంవత్సర వేడుకలను ప్రతీ ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఉండాలని, ప్రధానంగా యువత మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావొద్దని ప్రాణం విలువ గొప్పదని తెలిపారు. ఎవరైనా పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు




నవతెలంగాణ-సుబేదారి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీకి హనుమకొండ జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా కే . సోమశేఖర్, రాష్ట్ర ఆడిట్ కమిటీసభ్యులుగా కిరణ్‌కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీఎస్‌యూటీఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ .రవీందర్‌రాజు, పెండెంరాజు హర్షం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ముగిసిన టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న నూతన రాష్ట్ర కమిటీలో హనుమకొండ జిల్లా బాధ్యులకు స్థానం లభించిందన్నారు. హనుమకొండ జిల్లాకు చెందిన కే.సోమశేఖర్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా, డి.కిరణ్ కుమార్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వారు నియామకాన్ని అధికారికంగా ప్రకటించినట్లు వివరించారు. సోమశేఖర్ ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా, డి.కిరణ్ కుమార్ మర్కజి ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కొనసాగింపు



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

హనుమకొండ జిల్లా కేంద్రం ఏకశిలా ధర్నా చౌక్ వద్ద గత 25 రోజులుగా త మ ఉద్యోగాలను క్రమ బద్ధీ కరించాలని తక్షణమే పే స్కే ల్ అమలు చేయాలని సమ గ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం సెక్రటేరియట్ లో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్సీ కోదండరాం, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఈవీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగ సంఘ నాయకులతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం స్పష్టంగా ఎటువంటి హామీలు ఇవ్వకపోవడంతో చర్చలు విఫలం అవడంతో 26వ రోజు సమ్మె యధావిధిగా కొనసాగింది. దీనిలో భాగంగా హనుమకొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి షఫీ, డి.శ్రీధర్ ఆధ్వర్యంలో 26వ రోజు యధావిధిగా సమ్మె కొనసాగించారు. ఈ సమ్మె శిబిరానికి మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ విచ్చేసి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం నెరవేర్చాలని సమ్మెకు మద్దతు పలుకుతూ డిమాండ్ చేశారు. వారికి అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పోషకాహారంతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని లయన్స్ అధ్యక్షులు మినుముల కృపాకర్ అన్నారు. మంగళవారం హసన్‌పర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు స్థానిక లయన్స్ పండ్లు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ గత నెల రోజులుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఆకలికి ఇబ్బంది పడకూడదనే తలంపుతో పోషకాహార నిమిత్తం పండ్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత పదిహేడు సంవత్సరాలుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని వారికి మౌళిక సదుపాయాలకై కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బాలుర పాఠశాల నందు ఉపాధ్యాయులకు కుర్చీలు, ఫ్యానులను బహుకరించామని తెలిపారు. భవిషత్తులో విద్యార్థుల ప్రయోజనాలకోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు నాగమల్ల సుధీర్, చిలగాని మోహన్, తోట సంపత్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షులుగా కుమారస్వామి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా భీమదేవరపల్లి ఏపీఓ పెరుమాండ్ల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన జిల్లా ఏపీఓల సంఘం సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐనవోలు ఏపిఓ నక్క కుమారస్వామి ఉపాధ్యక్షులుగా శాయంపేట ఏపీఓ కీర్తి అనిత, ప్రధాన కార్యదర్శిగా కమలాపూర్ ఏపీఓ నలునూసుల రమేష్, కోశాధికారిగా ధర్మసాగర్ ఏపీఓ మార్క సంపత్, సహాయ కార్యదర్శిగా హసన్పర్తి ఏపీఓ కలకోల్లు విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా పరకాల ఏపీఓ మార్త ఇందిర, వేలేరు ఏపీఓ కె.విజయ ఎన్నికయ్యారు. నూతన జిల్లా ఏపీఓల సంఘం ఏర్పాటు కావడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరిరాజు హర్షం వ్యక్తం చేశారు.

అనుమానాస్పదంగా విద్యార్థి మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అనుమానస్పదంగా విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని వీరనారాయణ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. సీఐ పులి రమేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వీరనారాయణ గ్రామానికి చెందిన లోకిని కుమారస్వామి, సరిత దంపతులకు ముగ్గురు సంతానం. వారిలో ఒక కుమార్తె, కవలలైన ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో పెద్దవాడైన లోకిని రాము (15) 9వ తరగతి జమ్మికుంటలోని ఎస్టీ ప్రభుత్వ హాస్టల్ వుంటూ చదువుతున్నాడు. సోమవారం 3 గంటల సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదిఎవరో కావాలనే చేసారని అనుమానం కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు. తల్లి సరిత ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రావుల శారదకు డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ లేబర్‌కాలనీకి చెందిన రావులశారదకి రసాయనశాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రకటించినట్లు హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రవీందర్ ప్రకటించారు. ఆంటీ క్యాన్సర్ కారక రూపొందించి నందుకుహైబ్రిడ్ మాలిక్యూలను పిహెచ్ డి డిగ్రీని అందచేశారు. డాక్టర్ బి.శ్రీనివాస్ పర్యవేక్షణలో డిజైన్ అండ్ సింథసిస్ అండ్ బయలాజికల్ ఇవాల్యుయేషన్ ఆఫ్అమైడ్ అండ్సల్ఫోనమైడ్ కంటినింగ్ హెట్రో సైకిల్స్ అనే అంశంపైసమర్పించిన పరిశోధనకు గాను ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుందర్ రామ్, ప్రొఫెసర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ నర్సింహ, క్రిస్టోఫర్, ప్రొఫెసర్ దిన్‌పురి, డాక్టర్ కవిత, ఆమె కుటుంబ సభ్యులు అభినందించారు.



నార్లాపూర్ చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

- **ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామంలోని పెద్దవాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్, మత్తడి కాల్వను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. నార్లాపూర్ గ్రామం ముంపుకి గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కల్వర్టు ఇరువైపులా మత్తడి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మలహల్ రావు, సీనియర్ నాయకులు పర్లం మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి పర్యటనను జయప్రదం చేయాలి

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను జయప్రదం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యాన్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2025 జనవరి 5న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరకాల నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాల ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మొగిలిచర్ల, గొర్రెకుంట, విశ్వనాథపురంలో సబ్‌స్టేషన్‌లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు.



ఈ కార్యక్రమంలోగుడేప్పహడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భీరం సునంద సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, సంగం మాజీ ఎంపీపీ సౌజన్య, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, ఆత్మకూర్ మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్, మాజీ ఎంపిటిసి అర్షం వరుణ్ గాంధీ, మాజీ ఎంపిటిసి పరికరాల వాసు, మాజీ సర్పంచ్లు కంచ రవికుమార్ పర్వతగిరి రాజు, బరుపట్ల కిరీటి, ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, అలువాల రవి, బయ్య తిరుపతి సీనియర్ నాయకులు బోరిగం స్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతోనే విద్యార్థులకు అసలైన వికాసం : సీడబ్ల్యూసీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులకు విద్యతోనే అసలైన వికాసం కలుగుతుందని, ప్రతివిద్యార్థి విద్యపై పూర్తిగా దృష్టికేంద్రీకరించి చదవాలని సిడబ్ల్యుడి సభ్యులు, మోటివేషనల్ స్పీకర్, కజాంపురం దామోదర్ అన్నారు. మంగళవారం మండలంలోని దేవన్నపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమానికి ఇంచార్జ్ హెడ్మాస్టర్ అజీ ముద్దీన్ అధ్యక్షత వహించగా, ముఖ్యవక్తగా దామోదర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులంతా తమ శక్తియుక్తులను పూర్తిగా కేంద్రీకరించి తమనుతాము మరితగా మెరుగుపరచుకోవాలన్నారు. కష్టపడి ప్రణాళికాబద్ధంగా చదివితే ఏ అంశాన్నైనా వంటబట్టించుకో వచ్చని, పరీక్షలముందు హడావుడి పడేకంటే మొదటి నుండే క్రమపద్ధతిలో చదివితే ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. ఉన్నతపాఠశాలలోనే విద్యార్థులంతా చదువుతోపాటు, వినయం, విధేయత, సంస్కారం అలవరచుకోవాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజిక అంశాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. తప్పుడు ఆలోచనలు చేయకుండా ఉత్తమమైన అలవాట్లు, క్రమశిక్షణ, చక్కటి భవిష్యత్తుకోసం ఒక లక్ష్యం పెట్టుకొని శ్రమిస్తే విజయం మీదేనని అన్నారు.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ 'సెల్ ఫోన్'కు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలకు బలికావద్దని, ఇంటిలోని నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యలతో ప్రేమగా, మర్యాదగా మెలగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాకేంద్రాలు ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి రాగిజావ సేవించారు. పాఠశాలలోని వంటగది, లైబ్రరీ, తరగతి గదులు, స్కూల్ బ్యాంక్ ఆఫ్ చర్లపల్లి నీ ఎమ్మెల్యే పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం సమీపంలో కమ్యూనిటీ కిచెన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హెచ్ఎం అచ్చ సుదర్శన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ ఉద్యోగానికే వయసుకు కాదు : కుడా మాజీ చైర్మన్



నవతెలంగాణ-హసన్‌పర్తి

పదవీ విరమణ అనేది ఉద్యోగానికే కాని వయస్సుకు కాదని కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఎంపీడీవోగా హసన్‌పర్తిలో జూనియర్ ఫాకల్టీలో పని చేస్తున్న వి.సాయిచరణ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మంగళవారం హసన్‌పర్తి సంస్కృతి విహార్‌లో ఏర్పాటుచేసిన పదవీ విరమణ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్, సాయి చరణ్ ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ గత 34సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో వివిధ హెూదాల్లో పనిచేశారన్నారు. సాయి చరణ్ ఏ మండలంలో పనిచేసిన మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఉద్యోగ కాలంలో ఎలాంటి మచ్చలేకుండా పనిచేసిన సాయి చరణ్ అందరి మన్ననలను పొందారని తెలిపారు.ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన పదవి విరమణ తప్పదని తెలిపారు.ఈమేరకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ డిఆర్ డిఓ మేన శ్రీను, హసన్ పర్తి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ తో పాటు పలు మండలాల సిబ్బంది, స్నేహితులు, కుటుంబ సభ్యులు సాయి చరణ్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

ఆర్యవైశ్య వాసవిమాత పరపతి సంఘం
నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నక్కలగుట్ట



నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మాంగల్య షాపింగ్ మాల్ అధినేత కాసం నమశివాయ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సంఘం స్థాపించి పదేళ్లు పూర్తయినందున సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు, కార్తీక మాస వన భోజనాలు,ఉత్తమ విద్యార్థులకు సిల్వర్ మెడల్ అవార్డు అలాగే బీద విద్యార్థులకు సహాయాలు చేస్తున్నామని, ఈ యొక్క సంఘ సభ్యుల సహకారంతో ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, అలాగే గోపాలస్వామి దేవస్థానం నందు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపినారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు 2025 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతు రాబోయే సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి సత్యనారాయణ, బెజగం రజనీకాంత్, యెలగందుల రమేష్, కుంచం వీరభద్రరావు, మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ తోట నవీన్ , సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేప్ కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

నవతెలంగాణ-కమలాపూర్

మైనర్ బాలిక రేప్ కేసులో నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2018 సంవత్సరంలో మైనర్ బాలికపై రేప్ కేసు నిందితుడు అక్కన్నపేట మండలానికి చెందిన దాసరి సంపత్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష రూ. 27వేల జరిమానా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ హన్మకొండ అపర్ణ దేవి విధించినట్లు తెలిపారు. ఈ కేసును కాజీపేట ఏసిపి సత్యనారాయణ దర్యాప్తు చేశారు. బాధితురాలు పక్షాన కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజమల్లారెడ్డి వాదించారు. ఈ కేసులో నిందితుడికి శిక్షపడటంలో తన వంతు పాత్ర చేసి విధించిన కోర్ట్ కానిస్టేబుల్ హరీష్ విక్రమ్‌ని అభినందించారు. బాధితురాలికి రూ.2 లక్షల పరి హారం మంజూరైనట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన పసులూటి విజయ్ సోమవారం రాత్రి అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. ఇదే కాలనీ కి చెందిన తోట రమేష్ పసులూటి విజయ్ మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలకు రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తోట రమేష్ వెంట ఇంద్రాక్షి భార్గవ్, మార్క రాజు, ఇంద్రాక్షి పున్నం, అల్లం రాకేష్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రజల సుభిక్షమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

- **అభివృద్ధి, సంక్షేమం కొత్త సంవత్సరంలో వేగవంతం**
- **జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**
- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

యావత్ తెలంగాణా సమాజం సుభిక్షంగా ఉండాలి అన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసి విజయవంతమైందని ఆయన కొనియాడారు. మరికొద్ది గంటల్లో నూతన సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ఆయన హనుమకొండ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు పరిచిన చరిత్ర ప్రజా ప్రభుత్వం దని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజల ఆకాంక్షలకు తగిన ప్రణాళికలు రూపొందించి సుభిక్షమైన పాలనను అందించి కొత్తవరవడిని సృష్టించి న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. అదే ఒరవడితో నూతన సంవత్సరంలోనూ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా నిర్ణయాలు ఉంటాయన్నారు. ప్రజలు నూతన సంవత్స రంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి వారి అభ్యున్నతికి దోహదపడలని ఆకాంక్షించారు.

క్రీడారంగానికి కేంద్రంగా హనుమకొండ

- **మౌళిక వసతులు, అభివృద్ధికి కృషిచేస్తా**
- **జేఎన్ఎస్‌లో క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

క్రీడా రంగంలో హనుమకొండ అన్నివిధాలుగా సౌకర్యాలు ఉన్నాయని, క్రీడా కేంద్రంగా హనుమకొండ అభివృద్ధి చెందుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరుగుతున్న అథ్లెటిక్స్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. స్టేడియంలో జరుగుతున్న బాలిక, బాలుర 1500 మీటర్ల పరుగుల పందెం,లాంగ్ జంప్ క్రీడాలను జెండా ఊపి ప్రారంభించారు. క్రీడారంగం అభివృద్ధి కొరకు స్థానిక శాసనసభ్యుడిగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.క్రీడాలా పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రాఖ్యతలు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, నాయకులు, క్రీడాకారులు, కోచ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు తిలక్‌బాబు మృతి తీరనిలోటు

- **ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**



నవతెలంగాణ-నడికూడ

'నవతెలంగాణ' శాయంపేట మండల సీనియర్ జర్నలిస్టు బాల్నే తిలక్ మృతి మండల ప్రజలకు తీరనిలోటు అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వారి నివాసంలో ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మందశ్రీకాంత్ మాట్లాడుతూ తిలక్ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కొన్ని సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తూ అనేక సమస్యలపై కథనాలు రాసి సమస్యల పరిష్కార దిశగా పనిచేసి జర్నలిస్టు అనే పదానికి గౌరవం పెంచిన గొప్ప వ్యక్తి తిలక్ అని అన్నారు. ఇలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్, సిద్ధార్థ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైర్ అందజేత

నవతెలంగాణ-నడికూడ

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, హన్మకొండ శాఖ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ మాధం శెట్టి సంపత్, మాదంశెట్టి సదానందం జ్ఞాపకార్థం మాధంశెట్టి రాము రూ.17వేల వాటర్ ప్యూరిఫయర్, వాటర్ ట్యాంక్‌ను అందజేసినట్లు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన నీటిని అందజేయాలని, దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి101 ఏ గవర్నర్ గంప సాంబ మూర్తి మాట్లాడుతూ నడికూడ పాఠశాలకు కనీస వసతులు కల్పిస్తామని, పదవ తరగతిలో జిపిఎ 10 కి 10 వస్తే నగదు బహుమతులు అంద చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ గవర్నర్ గంపా సాంబ మూర్తి, కాబినేట్ సెక్రటరి నూతకుమార్, ట్రెజరర్ పబ్బతి నాగభూషణం, రీజనల్ చైర్మన్ మాధంశెట్టి సంపత్, హన్మకొండ వాసవి క్లబ్ చైర్మన్ ఇటుకుళ్ళ శ్రీనివాస్, లక్ష్మణకాంత్, డస్నక్ ఆఫీసర్ ఐత వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బందం మాదారపు సుమంత, శ్రవణ్ కుమార్, శారద, అశోక్ పాల్గొన్నారు.





గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షురాలుగా జి మల్లేశ్వరి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర మహిళా అభివ ద్ధి శిశు సంక్షేమ శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షురాలుగా భూపాలపల్లి సిడిపిఓ జి మల్లేశ్వరి ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సిడిపిఓ మల్లీశ్వరి ని మర్యాద పూర్వకంగా కలిసి అంగన్వాడి టీచర్లు, ఆఫీస్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద, అరుణ, రజిత,మాధవి, అప్సర సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

టీఎస్ యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు ఈక లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోవిందరావుపేట గౌట్ హైస్కూల్, జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), జెడ్పిహెచ్ఎస్, చల్వాయి ఎంపీపీఎస్‌లో 2025 డైరీ, క్యాలెండర్‌ను యూటీఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి, గోవిందరావుపేట కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మండల విద్యాధికారి దివాకర్, ప్రధానోపాధ్యాయులు కె.రఘురాం పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు. పీఆర్సీ రిపోర్టును తెప్పించి వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్ ను ఎస్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 41 ఏళ్లుగా పోలిస్‌శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పదవీ విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ నగేష్, జిల్లా పోలిస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి, పదవీ విరమణ పొందిన సుధాకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భూనిర్వాసిత రైతు ఖాతాల్లో డబ్బులు జమ

- ఆర్డీఓ మంగీలాల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూనిర్వాసిత రైతులకు ప్రభుత్వం నుండి చెల్లించే నగదు డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని భూపాలపల్లి ఆర్డీవో మంగిలాల్ తెలిపారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సుమారు 35 కిలోమీటర్లలో వెల్లుతున్న నేషనల్ హైవే భూనిర్వాసితులకు ఇవ్వవలసిన డబ్బులు ఎకరానికి 21లక్షల నుండి 28లక్షల వరకు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. చిట్యాల మండలంలోని కాల్వపెల్లి, గిద్దముత్తారం, నవాబుపేట, టేకుమట్ల మండలంలోని రాఘవపూర్, పంగిడిపల్లి, అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాలున్నాయిని, మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఈ గ్రామాలకు ఈ హైవేలో భూములు కోల్పోయారని అన్నారు. చిట్యాల మండలం నవాబ్‌పేట, టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లె గ్రామంలోని రైతులకు వారి ఖాతాల్లో మంగళవారం జమచేయడం జరిగిందని అన్నారు. మొత్తం రూ.16కోట్ల29లక్షల6వేల413 డబ్బులను రైతుల ఖాతల్లో జమ చేసినట్టుచ తెలిపారు. పంగిడిపల్లి, నవాబుపేట గ్రామాల రైతులకు 98మందికి డబ్బులు జమచేసినట్టు చెప్పారు. మిగిలిన రైతులు ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రైతులను కోరారు.



ఇందిరమ్మ సర్వే పూర్తి చేయాలి : ఆర్డిఓ

నవతెలంగాణ-గణపురం

గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని భూపాలపల్లి ఆర్టీవో మంగీలాల్ తెలిపారు. మంగళవారం మండలంలోని చెల్బూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ సర్వేలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటింటి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ సర్వేకు వచ్చిన వారికి ప్రజలు సహకరించాలన్నారు. మరో మూడు రోజుల్లో ఈ సర్వే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ సర్వేపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో మెరిసిన 'శ్రీ చైతన్య'

- పాఠశాల ప్రిన్సిపల్ చీరాల అనిల్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మొదటి లెవెల్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ చీరాల అనిల్ తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభ వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ స్వామి మాట్లాడుతూ.. ఐఎన్‌టిఎస్‌ఓలో మూడు నుండి 10వతరగతి విద్యార్థులు గణితంలో 51 మంది, సైన్స్‌లో 17 మంది, ఆంగ్లంలో 20మంది, రీజనింగ్‌లో 9మంది, సోషల్‌లో 37మంది మొత్తంగా 134మంది విద్యార్థులు ఫిబ్రవరి 2న 2025 లో జరగబోయే రెండో లెవెల్ పరీక్షకి ఎంపికైనట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి, ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ ఇన్‌చార్జి భాస్కర్, ప్రైమరీ ఇన్‌చార్జి నవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటోమొబైల్ వ్యాపారంలో 'కింగ్'

- రైతులకు అండగా... ఆటోమొబైల్ వ్యాపారంలో విక్రమార్కుడిలా...
- సీపీఐ(ఎం), వ్యవసాయానికి చేదోడుగా...
- అన్న బాటలోనే అంచలంచెలుగా...

ఇదీ గుర్రం పుల్లారావు ప్రస్థానం

నవతెలంగాణ-వెంకటాపురం

అతను సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు. బతుకు దెరువు నిమిత్తం ఆయన అన్నతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా నుంచి 1992లో వచ్చాడు. అంచలంచలుగా ఎదిగి అందరి మన్ననలు పొందాడు. ఏజెన్సీ వ్యవసాయానికి అనుగుణంగా వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచుతూ రైతులకు అందిస్తున్నాడు. ఆటోమొ బైల్ రంగంలో కింగ్‌లా ఏజెన్సీ రైతులకు అండగా నిలుస్తున్నాడు. ఆయనే వెంకటాపురం మండలానికి చెందిన గుర్రం పుల్లా రావు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన పేరు అం దరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాంక్షిద్దాం.

వెంకటాపురం మండల కేంద్రంలో పుల్లారావు ఆయన అన్న గుర్రం వెంకటేశ్వర్లుతో కలిసి శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్ ప్రారంభించారు. వ్యవసాయానికి సంబంధించిన పరి కరాలను రైతులకు అందుబాటు ధరలో విక్రయిస్తూ వెంక టాపురం, వాజేడు, ఏటూర్‌నాగారం మండలాలతోపాటు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల రైతులకు సుపరిచి తుడు అయ్యాడు. ఆటోమొబైల్, సామాగ్రితో పాటు, వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను సైతం రైతులకు అం దుబాటు ధర లో అందించడం విశేషం. వ్యాపారం కొనసాగించే క్రమంలో తన అన్న గుర్రం వెంకటేశ్వరరావు ఆకస్మికంగా మరణించారు. దీంతో మనోవేదనకు గురైన పు ల్లారావు వ్యాపారాన్ని వదిలేద్దామని అనుకున్నాడు. బంధువులు, మిత్రుల సూచనల మేరకు 34 సంవత్సరాలుగా వ్యాపారాన్ని మరింత విస్తృతం చేశాడు. చిన్న, సన్న కారు రైతులకు మొదలు, పెద్ద రైతులకు కూడా వారికి అవసరమైన వస్తువులను శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్‌లో కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. అందుబాటులో లేని పరికరాలను రైతుల అవసరాల మేరకు విజయవాడ, హైద రాబాద్, వరంగల్ వంటి నగరాల నుండి రైతులకు అసౌకర్యం కలగకుండా అందించడం విశేషం. ఇలా అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడైన పుల్లారావు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

అన్న బాటలోనే...



తన అన్న గుర్రం వెంకటేశ్వరరావు వ్యవసాయం పనుల నిమిత్తం వెంకటాపురం మండలానికి వచ్చాడు. ఈ క్రమంలో పేద ప్రజల పక్షాన సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడై కడవరకు మార్క్సిజమే ఊపిరిగా ఎర్రజెండా వీడలేదు. ఇదే బాటలో తమ్ముడు పుల్లారావు సైతం సిపిఎం పార్టీ అంటే మొదటి నుంచి మక్కువ. వ్యాపారం చేస్తూనే పార్టీ మీద ఉన్న అనుమానంతో ప్రజాశక్తి పేపర్ను సైతం మండలంలో నడిపించాడు. అన్న మరణం తర్వాత సిపిఎం పార్టీకి, పార్టీ కార్యక్రమాలకు సాయం చేస్తూ పార్టీకి చేదో గా ఉంటున్నాడు. గుర్రం పుల్లారావు.



పత్తి కొనకుండా.. ఘరానా మోసం !

చర్యలు తీసుకోవాలి : బాధిత మహిళా రైతు

నవతెలంగాణ-చిట్యాల

రైతులను మోసగిస్తూ ఘరానా మోసానికి ఓ అధికారి తెలరలేపాడు. దీంతో స్థానిక కాటన్ మిల్లుల్లో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. ఈ విష యమై స్థానిక విలేకరులు ప్రశ్నిస్తే 'ఏం చేసుకుం టారో.. చేసుకోండి... ఏం రాసుకుంటారో రాసుకోండి..' అంటూ సీసీఐ అధికారి నిర్లక్ష్యపు సమాధానమివ్వడం విస్మయం కలిగిస్తోంది. వివరాల్లోకి వెళ్తే...

చిట్యాల మండల కేంద్రంలోని బాలమురుగన్ కాటన్ మిల్ ఇండస్ట్రీస్‌లో సీసీఐ అధికారి రమేష్ రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన మహిళా రైతు నక్క కొమురమ్మ మంగళవారం తన భూమిలో పండిన కాటన్ 51 క్వింటాళ్ల బాలమురుగన్ కాటన్ మిల్లుకు తీసు కు వచ్చింది. సీసీ అధికారి రమేష్ మాచర్ చెక్ చేసి ధర నిర్ణయించి లోపలికి పింపించారు. కాటన్ మిల్లులో పత్తిని డంపు చేసుకున్న అనంతరం పత్తి బాగాలేదని గేటు బయట ట్రాక్టర్‌తో సహా పంపించాడు. కాళ్ల మొక్కుతా నా పత్తి కొనుగోలు చేయండని వేడుకున్నా పట్టించుకోలేదని బాధిత రైతు విలపించింది. చేసేదేమి లేక స్థానిక విలేకరుల ఎదుట తన గోడును వెలిబుచ్చింది. ఎంత చెప్పినా మహిళ రైతు కాటన్ కొనుగోలు చేసే ప్రసక్తే లేదని వారించాడు. చివరికి మహిళా రైతు సదరు అధికారి కాళ్ల మొక్కుతానని వేడుకున్నా పట్టించుకోలేదు. క్వింటాకు 5కిలోలు కట్ చేసుకొని తన పత్తిని కొనుగోలు చేయాలని ప్రాధేయపడ్డా వినిపించుకోలేదు. మిల్లుకు తెచ్చిన పత్తిని గేటు బయట ఉంచుకొని నిరీక్షించడం పట్ల తోటి రైతులు నిర్ఘాంత పోయారు. జిల్లా కలెక్టర్ స్పం దించి సం



బంధిత అధికారి, కాటన్ మిల్లు యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు పేర్కొన్నారు.

నాణ్యత లేదు... : సీసీఐ అధికారి రమేష్

పత్తిలో నాణ్యత లేదు. బాగా నలకగా, గుత్తికాయలతో ఉంది. దీంతో కొనగోలు చేయలేదు. నిబంధనల మేరకే పత్తి కొనుగోలు చేస్తున్నాం. నాణ్యత ఉన్న పత్తినే కొంటున్నాం. మా పై అధికారుల నుంచి ఇలాంటి పత్తి కొనాలనే ఎలాంటి ఆదేశాలు లేవు.

నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో సఫలీకృతం : జిల్లా ఎస్పీ పి శబరీష్

నవతెలంగాణ - ములుగు

గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో క్రైం రేటు పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్ తెలిపారు. ములుగు జిల్లాకి సంబంధించిన వార్షిక విలేకర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. 2024లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, నేరాల నియంత్రణకు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని 375 సీసీటీవీ కెమెరాలని కలిపి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నేరాల తగ్గింపు, కేసులని ఇన్వెస్టిగేషన్ చేయడం సులభతరమైందన్నారు. 2024లో ముఖ్యంగా విసిబుల్ పోలీసింగ్ ద్వారా చట్టవిరుద్ధంగా ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్న పిడిఎస్ రైస్, ఇసుక, గంజాయిని



అరికట్టి, 59 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం జిల్లా పరిధిలో 1597 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 2148 కేసులు నమోదయ్యాయని వివరించారు. 2024లో రేప్ కేసులు, 2023 సంవత్సరం కన్నా తక్కువగా నమోదయ్యాయని వివరించారు. ఈ సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మేడారం, ఎంపీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో నివారణా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నివారణ అవగాహన కార్యక్రమాలలో భాగంగా యువతకు క్రికెట్ అండ్ వాలీబాల్ టోర్న మెంట్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు అదనపు ఎస్పీ సదానందం, డిసిఆర్బి డీఎస్పీ కిశోర్‌కుమార్, ములుగు డీఎస్పీ నాలువాల రవీందర్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ అజయ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సీఐలు శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.



మాతృత్వం గొప్ప వరం - అందుకు దత్తత ఓ మార్గం

- జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష

నవతెలంగాణ - ములుగు

మాతృత్వం గొప్ప వరమని అందుకు దత్తత ఓ మార్గమని జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష అన్నారు. జిల్లా కేంద్రం లోని బాల రక్షా భవన్‌లో దత్తతపై దత్తత కొరకు దరఖాస్తు చేసుకున్న తల్లితండ్రులకు అవగాహన, సాంకేతిక సహకార కార్యక్రమం జరిగింది. పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పోషించలేక లేదా కొన్ని భాధాకరమైన సందర్భాల్లో పసి పిల్లలను విడిచిపెట్టి వెళుతుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ ఆధ్వర్యంలో సంరక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పారదర్శక పద్దతిలో ఆన్‌లైన్ విధానంలో దత్తత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తద్వారా చట్టబద్ధంగా పిల్లల దత్తత ఇస్తారని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ... దత్తత మార్గదర్శకాలను దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు. ముఖ్యంగా రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతని కూడా ఆన్‌లైన్‌లో 'కర' పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ అధికారి(ఐసి) పి కృష్ణవేణి, ఎల్పిపిఓ డి సంజీవ, సిహెచ్ఎల్ కౌన్సిలర్ ఎం రజిని, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది ఎన్ స్వప్న, డీసీపీయూ సిబ్బంది సదయ్య, రాజు, దత్తత కోరు తల్లిదండ్రులు, దత్తత తీసుకున్న తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మేడారంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరుగు మేడారం మినీ జాతరకు పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా మంగళవారం మేడారంలోని వివిధ రద్దీగా ఉండే ప్రదేశాల్లో గద్దెల ప్రాంగణంలో విస్త తంగా పర్యటించారు. చెత్త, చెదారం, కుళ్ళిన పదార్థాలు, కళేబరాలు, ప్లాస్టిక్ కవర్లు ఇక్కడ విచ్చలవిడిగా కింద పడిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మేడారంలోని మరుగుదొడ్లను క్లీనింగ్ చేసి వాడుకలోకి తీసుకొచ్చారు. భక్తులు మరుగుదొడ్లను వాడుకొని నీళ్ల పోయాలని సూచించారు. మేడారంలో భక్తులకు సౌకర్యార్థం నిర్మించిన షెడ్లు ను సందర్శించి పరిశీలించారు. భక్తులు విడిది చేసే షెడ్ల మెయింటెనెన్స్ నిమిత్తం (కూలీలను) తాత్కాలిక ఉద్యోగులను నియమించారు. మేడారంలో పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారించినట్లు జిల్లా పంచాయతీ అధికా దేవరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మేడారం మినీ జాతరకు వచ్చే భక్తులు ప్లాస్టిక్ నిషేధమని, వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయరాదన్నారు. ఆయన వెంట ఎంపీవో శ్రీధర్ రావు, మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొత్తికోయలకు దుస్తులు పంపిణీ

- ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిపి

మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గొత్తికోయలకు మంగళవారం ఎస్సై తాజుద్దీన్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో మండలంలోని కొమరం భీమ్ ఆదివాసి నగర్ గొత్తికోయ గిరిజనులకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 2024 ముగిసి 2025లో అడుగుపెడుతున్న సందర్భంగా గొత్తికోయ గిరిజనులు కూడా అందరితో పాటు సమానంగా సంతోషాన్ని పంచుకోవడానికి వారికి వస్త్రాలను పాదరక్షలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించొద్దని అన్నారు. వారికి ఆశ్రయం కల్పించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గొత్తి కోయగూడాలలోకి అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా అల్లర్లు సృష్టించకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలి

- సర్వ శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులు 18ఏళ్లుగా తెలంగాణ సమగ్ర శిక్షలో వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగిస్తున్నామని, తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మూకుమ్మడిగా ఉరేసుకుని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతేడాది సెప్టెంబర్ 13న టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏక శిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు రూ.20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం తక్షణమే ప్రకటించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. లేదంటే పే స్కేల్ ప్రకటిస్తే ఆ నందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వా నికి, ఇ టు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్య నిర్వహణలో అంకితభావంతో పాల్గొంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, మహిళా అధ్యక్షురాలు చల్ల సునీత, మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, సతీష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మిరపలో నల్లి నివారణకు మార్గో పవర్

నవతెలంగాణ-చిట్యాల

మిరపలో నల్లి నివారణకు మార్గో పవర్ వాడండి అని ప్రగతి అగ్రి సైన్స్ డైరెక్టర్, భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు రైతులకు సూచించారు. మంగళవారం ప్రగతి అగ్రి సైన్స్‌ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని, బాసింగపల్లి, నవాబుపేట, చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో రైతులతో కలిసి స్థానిక అగ్రి సైన్స్ డీలర్ గుమ్మడి సత్యనారాయణతో కలిసి మిరప పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 25 రోజుల నుంచి మిరప పంటలను సందర్శించడం జరుగుతుందని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాలో నల్లి ఉధృతి వల్ల మిరప తోటలకు నష్టం జరుగుతుందని అన్నారు. రైతన్నలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ అధికారులు, అనుభవజ్ఞులైన డీలర్ సలహాల మేరకు మందులు వాడాలని సూచించారు.



నల్లి ఉధృతి నివారణకు ప్రగతి అగ్రిసైన్స్ మార్గో పవర్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతులు కాల్వ శ్యాంసుందర్ రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

ఎల్కేశ్వరంలో పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎల్కేశరం గ్రామమంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. షెడ్యుల్డ్ తెగలు, కులాలపై గ్రామంలో ఏదేని అంటరాని తనం, అస్పృశ్యత, వివక్షత ఉంటే వాటిపై చర్చించుటకు, వాటిని నిర్మూలిం చుటకు చట్టపరమైన ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అవ గాహనా కల్పించారు. సర్వేనెంబర్ 167కు సంబంధించి ఎప్పటి నుండో ఫారెస్ట్, రెవిన్యూ భూ సమస్య గురించి లేవనెత్తగా త్వరలోనే ఫారెస్ట్ రెవిన్యూ జాయింట్ సర్వే చేసి పరిష్కరిస్తామని రెవిన్యూ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, నాయబ్- తహసీల్దార్ కె కృష్ణ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ బి జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు ప్రజాప్రతి నిధులు, పాల్గొన్నారు.





యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రంజిత్‌కుమార్ ఎన్నిక

- పలువురికి రాష్ట్ర కమిటీలో చోటు



నవతెలంగాణ-జనగామ

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా జనగామ జిల్లాకు చెందిన రంజిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఈ నెల 28, 29,30 తేదీల్లో నల్లగొండలో జరిగిన రాష్ట్ర మహా సభలలో జనగామ జిల్లాకు చెందిన పలువురికి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు. జిల్లాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆకుల శ్రీనివాసరావును ఫామిలీ వెల్ఫేర్ ఫండ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పి చంద్రశేఖరరావు, ఎం.వెంకటేష్, టీ.హేమలత ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో జిల్లా నుండి 5 గురికి రాష్ట్ర కమిటీలో చోటు దక్కడం పట్ల జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, కోశాధికారి శ్రీనివాస్, కృష్ణ, కష్ణమూర్తి, కనకయ్య, యాదవరెడ్డి, శ్రీనివాస్, వెంకటాద్రి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

పారా క్రీడాకారులను తరలించిన అధికారులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సీఎంకప్-2024 రాష్ట్ర స్థాయి పారా క్రీడలకు జిల్లా నుంచి ఎంపికైన 24 మంది పారా క్రీడాకారులను మంగళవారం హైదరాబాదులో నిర్మించే రాష్ట్రస్థాయి క్రీడలకు జిల్లా అధికారులు తరలించారు. గచ్చిబౌలిలోని స్టేడియంలో నిర్వహించే క్రీడలకు తరలించిన క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్ రెడ్డి జెండా ఊపి పంపించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల సిబ్బందితోపాటు వివిధ క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామారావునాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

వరిలో అధిక దిగుబడులు సాధించేందుకు డ్రమ్ సీడర్ సాగుతో పాటు వెద జల్లే పద్ధతిని అవలంబించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ధరంసోత్ రామారావు నాయక్ వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాలకుర్తి రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు అజ్మీర పరశురాంనాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామారావునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసా య శాఖ సూచనల మేరకు రైతులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వరి లో డ్రమ్‌సీడర్, వెద జల్లే పద్ధతిని అవలంబించి పంటలో సస్యరక్షణ చర్యలను చేపట్టే విధంగా రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. కలుపు నివారణ చర్యలు చేపట్టేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. రైతుబీమానమోదులో జాప్యం చేయరాదని సూచించారు. పంటల సాగు వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. రైతు నేస్తం సూచనలను తప్పకుండా పాటించి క్షేత్రస్థాయిలో రైతులకు వివరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల వ్యవసాయ శాఖ అధికారులు శరత్చంద్ర, విజయ్ రెడ్డి, ఏఈఓలు రాధిక, లక్ష్మీ ప్రవళిక, దీపక్,కీర్తి, మహేష్, కీర్తి స్నేహ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన రోడ్డ రాము లు, కొండ వీరన్న, తీగారం గ్రామానికి చెందిన బైకానీ సోమయ్య లు ఇటీవలె మతి చెందడంతో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. రాములు, సోమయ్య మతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాల చైర్మన్ కూసబోయిన కుమార్ కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కారుబోతుల వేణు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్బాస్ అలీ, బిల్లా సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాము శ్రీనివాస్, దొంతమల్ల గణేష్, పాము శ్రీనివాస్, కటారి పాపారావు, వీరమనేని సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జౌళిశాఖ కమిషనర్‌ను కలిసిన చేనేత నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



హైదరాబాద్ నాంపల్లిలో తెలంగాణ చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య మేడమ్‌ను మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుర్రపు బాలరాజు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. చేనేత సమస్యలపై కలిసి పరిష్కరించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. వీరి వెంట ప్రచార కార్యదర్శి మంగళపల్లి కష్ణమూర్తిలు తెలిపారు.

హౌసింగ్ పీడీగా మాతృనాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



హైదరాబాద్ జీహెచ్ఎంసీలో పనిచేసిన గహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ గా ఎ.మాతృ నాయక్ పదోన్నతిపై మంగళవా రం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

హెల్తీ ఫుడ్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నగరంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెల్తీ ఫుడ్‌కోర్ట్' ని ర్వాహకసభ్యులు కిరణ్ ఎమ్మెల్యే ను ప్రత్యేకంగా సన్మానించారు. ఎమ్మెల్యే వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్‌బాబు



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్ బాబు తెలిపారు. పాలకుర్తి ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ గోవిందు శ్యాంసుందర్ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు.శ్యామ్ సుందర్ ను సహచర ఉద్యోగులు, స్థానికులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్ బాబు మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. శ్యాంసుందర్ అంకితభావం గల ఉద్యోగి అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించాడని గుర్తు చేశారు. శ్యాంసుందర్ ఉత్తమ సేవలకు గాను సీఎం పురస్కారం, ఉత్తమ సేవా పురస్కారం, డిస్ట్రిక్ట్ లీడింగ్ ఫైర్ మాన్ గా గుర్తింపు పొందాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీరాములు, అగ్ని మాపక విభాగం ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రజాపోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- 3వ జిల్లా మహాసభల్లో పలు తీర్మానాలు



నవతెలంగాణ-జనగామ

జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రైతన్న సాయుధ పోరాట స్ఫూర్తి తో ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. డిసెంబర్ 27, 28 తేదీల్లో జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం)జిల్లా మహాసభలు ముగిసిన సందర్భంగా మంగళవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కనకారెడ్డి మహాసభల సందర్భంగా తీర్మానించిన అంశాలను వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం జిల్లాలో సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జిల్లాలో పేద ప్రజలు గూడు కోసం గుడిసెవాసుల పోరాటాలతో పాటు నిరుద్యోగ యువత ఉపాధి, మహిళలు ఆత్మరక్షణ కోసం, కార్మికరంగం కనీస వేతనాల కోసం ఆయా రంగాల్లో వివిధ రూపాల్లో సీపీఐ(ఎం)పార్టీ ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభల్లోపలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. మహాసభలో జిల్లాఅభివృద్ధికి మూడు సంవత్సరాల్లో నిర్వహించబోయే పలు తీర్మానాలను మహాసభ ఆమోదించారు.

తీర్మానాలు ...

జనగామ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలని, నీటి వనరుల ప్రాజెక్టు పూర్తిచేసి విద్యా వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, జిల్లాలో 22 శాతంగా ఉన్న దళితులను 12 శాతంగా ఉన్న గిరిజనులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, జిల్లాలో సగభాగంగా ఉన్న మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని వరకట్న వేధింపులు ఆపాలని మహిళలను సమానంగా గౌరవింపబడాలని, జిల్లాలో ప్రజలకు నష్టం కలిగిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలి, రైతాంగ సమస్యలు పరిష్కరించి రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని,వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీపనిలోపనిదినాలు పెంచిరోజుకు రూ.600లుఇవ్వాలని, పనిభద్రత కల్పించాలని, జిల్లాలో గణనీయంగా ఉన్న వత్తుదారులను వారి వత్తులను ఆధునికరించి ఆదుకోవాలని, జిల్లాలో ఇళ్ల స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇందిర ఇండ్లు అందరికీ ఇవ్వాలని, అన్ని రకాల పెన్షన్స్ రేషన్ కార్డ్స్ ఇవ్వాలని, ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కారం చేయాలని, జిల్లాలో ఉన్న అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని, విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల వెంటనే విడుదల చేయాలి. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లాలో ఉన్న మైనార్టీలను అన్ని రంగాల్లో అభివద్ధి అయ్యేవిధంగా కృషి చేయాలని, జిల్లాలో పేరుకుపోతున్న మూడవ విశ్వాసాలను మూఢనమ్మకాలను అరికట్టే విధంగా సాంస్కృతిక రంగం అభివృద్ధి కావాలి ఇది సమాజ పురోగమనానికి ఉపయోగపడుతుందని,జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, జిల్లాలో 6 గ్యారెం టీలను సక్రమంగా అమలు చేయాలని, బస్సు సౌకర్యం లేని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో 25 మందితో నూతన జిల్లా కమి టీ ఎన్నికైనది అని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, అహల్య, రాపర్తి సోమయ్య, బోట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, పొత్కనూరిఉపేందర్, ముని గల రమేష్, కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, పికనక చారి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండగుల మురళీకృష్ణ
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని మండల కార్యదర్శి దండగుల మురళీకృష్ణ అన్నారు.. మంగళ వారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యంసోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు.. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు. దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్, కర్ణాకర్, స్నేహ, నశ్విత, శృతి, అశ్విని, నజ్రీమ్ కీర్తి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

2025లో ప్రజలు సుఖసంతోషాలతో ముందుకు సాగాలి

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికంగా అభివద్ధి చెంది ముందుకు సాగాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు. నియోజకవర్గంలో అభివద్ధితోపాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని



తెలిపారు. 2025 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని, కోరుకున్నారు. పేదలందరికీ 2025 ఆశాకిరణంగా మారబోతుందని, పేదల కల నెరవేరుతుందని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ



నవతెలంగాణ-జనగామ

ప్రైవేటు పాఠశాలలకు తొత్తుగా జిల్లా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దాసగాని సుమ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమావేశంలో సుమ మాట్లాడారు. జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలు విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని లోని గౌతమి మోడల్‌స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఐఐటి, మోడల్, మెడికల్ పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు. ఇట్టి విషయంలో ఎంఈఓ విచారణ జరిపి ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్కూల్ తో కుమ్మక్కు అయ్యారని మండి పడ్డారు. ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేశారు అన్నారు. అలాగే జిల్లా విద్యాధికారి దేవురుప్పులలోని బాల యేసు స్కూల్‌కి తొత్తుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. అదే విధంగా అవగాహన లేని డ్రైవర్లతో అటెండెంట్ లేకుండా బస్సులు నడిపిస్తున్నారన్నారు. నిబంధనలోకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోకుండా జిల్లా విద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే విద్యా శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్రవంతి, కీర్తన, మానస తదితరులు పాల్గొన్నారు.

వరి పంట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నాగారంలో మోహన్‌రెడ్డి అనే రైతుకు చెందిన వరి పంట క్షేత్రప్రదర్శనను మంగళవారం వ్యవసాయశాఖ ఏడిఏ వసంత సుగుణ పరిశీలించారు. సేంద్రియ వ్యసాయం పై రైతుకు అవగాహనా కల్పించడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం వల్ల నేలలో కర్బనా స్థిరకరణ, నేలను సంరక్షించుట, నేల సారవంత త పెంచుట, సేంద్రియ వ్యవసాయంవల్ల జీవుల వైవిద్యాన్ని నేల లో గల సూక్ష్మ జీవుల పెరుగుదలను వృద్ధిపరుస్తాయని యాసంగి పంట కాలం లో వరిపంటలో తీసుకోవాల్సిన సస్యారక్షణ చర్యలగురించి కూడా వివరించడం జరిగింది. రైతులు ఎప్పుడు



పురుగు మందులనే వాడకుండా అప్పుడపుడు పొలాన్ని దుక్కి చేయడం వలన నిద్రావస్థలో వున్నా పంటకు హానిచేసే పురుగుల లద్దెపురుగులు, ప్యూపా దశలు పైకి వస్తాయి, వాటిని పక్షులు, కొంగలు వంటి జీవులు తినడం వల్ల కూడా పురుగుల ఉధృతిని సహజంగా తగ్గించుకోవచ్చు అని తెలిపారు. ఈ క్షేత్రప్రదర్శనలో ఏడిఏ వ్యవసాయం విస్త రణ అధికారిని ఎ.ప్రత్యుష, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గ ప్రజలకు మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నియోజకవర్గ ప్రజలందరి సహకారంతో ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీల్లో ప్రధాన అంశాలను పరిష్కరించుకోగలిగామని తెలిపారు. ఈ ఏడాది కాలంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం సహకారంతో మొత్తం రూ.750కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానన్నారు. అందులో ప్రధానంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, 100పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, స్టేషన్‌ఘనపూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీ గా చేసుకోవడంతో పాటు సాగునీటి కోసం ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్‌పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించుకోబోతున్నామని అన్నారు.

2025 నూతన సంవత్సరంలో ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన అభివద్ధి కార్యక్రమాలను చేసుకోవడంతో పాటు పేదవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించబోతున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో తన వెన్నంటే ఉంటూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరి ఆశలు, ఆకాంక్ష నెరవేరాలని అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి



ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గురుకులాల కోఆర్డినేటర్, పాలకుర్తి మండలంలోని గూడూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుకరాథోడ్ తెలిపారు. మంగళవారం రేణుక రాథోడ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో ఐదవతరగతి ప్రవేశాలకు విద్యార్థిని,విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 5వ తరగతిలో చేరెందుకు 2024 డిసెంబర్21 నుండి ఫిబ్రవరి 1 వరకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఐదవ తరగతిలో గురుకులాల్లో చేరే విద్యార్థినీ, విద్యార్థులు టీజీ సెట్.సిజీజీ.గౌట్.ఇన్‌లో వంద రూపాయలు చెల్లించి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఐదవతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకునే విద్యార్థులకు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. గిరిజన గురుకులాల్లో 6,7,8,9 తరగతులలో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

వివరాల కోసం టిజిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ 040 233915 98, టిజిటిడబ్ల్యూఆర్ఎస్ 9491063511, ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ఐఎస్ 040 23328266, టీజీఆర్ఈఐఎస్ 040 24734899 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ముత్తారంలో క్షుద్ర పూజల కలకలం

- భయాందోళనలు ప్రజలు

నవతెలంగాణ-పాలకుర్తి

మూఢనమ్మకాలను ప్రోత్సహించేందుకు మండలంలో యదేచ్ఛగా క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలోని ముత్తారం గ్రామ శివారులో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన క్షుద్ర పూజలు మంగళవారం వెలుగులోకి వచ్చాయి. క్షుద్ర పూజలను చూసిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముత్తారం మల్లంపల్లి గ్రామాల మధ్య రోడ్డు పక్కనే ముత్తారం గ్రామానికి సమీపంలో ఉన్న తోడేళ్ల కుంటలో క్షుద్ర పూజలు జరగడంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతు కూలీలు భయాందోళనకు గురవుతున్నారు. క్షుద్ర పూజల్లో బతికి ఉన్న నల్లటి మేక అవయవాలను బయటకు తీసి క్షుద్ర పూజలు నిర్వహించారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్షుద్ర పూజలు నివారించేందుకు పోలీసులు చర్యలుచేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు, క్షుద్ర పూజల నివారణ పట్ల పోలీసు కళా బందం చే అవగాహన కల్పించాలని ప్రజలు కోరారు.



ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి పర్మినెంట్ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నటువంటి దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలను ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యను పరిష్కరిం చాలన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, 16 కేజీబీవీల ప్రత్యేకాధికారులు మున్నీ, సరస్వతీ, సుమలత సింగర్, రాజశ్రీ, రవి, భాస్కర్‌రావు, అనిల్, ప్రభాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల జోన్‌గా ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్



భూకబ్జాదారుల నుండి మహబూబాబాద్ పట్టణంలో స్థలాలను కాపాడి వీధి చిరు వ్యాపా రుల జోన్‌గా ఏర్పాటు చేయాలని సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం టూ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆక్రమణకు గురవుతున్న స్థలము దగ్గర ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ తొర్రూరు బస్టాండ్ కు ఎదురుగా ఉన్న స్థలము ఓసి క్లబ్ స్థలము భూ కబ్జాదారులు ఆక్రమించాలని చూస్తున్నారని, వెంటనే వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఓసీ క్లబ్ స్థలాన్ని తొర్రూరు బస్టాండ్ ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వీధి చిరు వ్యాపారుల జోనుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ వేలాదిమంది చిరు వ్యాపారుల కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవత్ హేమానాయక్, నక్క సైదులు, బానోతు వెంకన్న, ఎర్ర శ్రీను, ఎస్‌కే.తాజ్ఞు, పులుగుజు వెంకన్న, మందుల మహేందర్, ఇల్లుటూరి లాలయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికులు సీఐటీయూలో చేరిక

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులు మంగళవారం సీఐటీయూలో చేరారు. స్థానిక గాంధీ పార్క్ ఆవరణలో జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, మున్సిపల్ రాష్ట్ర నాయకులు కాంపల్లి శ్రీను సమక్షంలో సుమారు 150 మంది కార్మికులు బీఆర్‌టీయూ నుండి సీఐటీయూలో చేరారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 11వ పీఆర్‌సీ ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులకు పెరిగిన వేతనం అందరికీ అమలు చేయాలని, కార్మికుల మధ్య వ్యత్యాసం ఉండకూడదని, అందరికీ వేతనాలు అమలయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలన్నారు. మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని, ఈనెల 25 వరకు తమ సమస్యలు పరిష్కారం కాకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పుచ్చకాయల ఎల్లయ్య, ఆకారం విజయ్, ఇమ్మడి పద్మ తప్పెట్ల రజినికుమార్, తప్పెట్ల శ్రీధర్, మధుసూదన్, అశోక్, రాములు, జల్లె వీరన్న నవీన్, అర్చన, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

- జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు



నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థి పోరాటాలకు వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు అన్నారు. మంగళవారం మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం ఆశయాలతో కూడిన జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని, ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండలం కమిటీ సభ్యులు సురేష్, ప్రవీణ్, సందీప్, దీక్షిత్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



విద్యారంగ సమస్యల పరిష్కార పోరాటంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మడమతిప్పని పోరాటాలు చేసిందని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ సూర్య ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించగా అనంతరం నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు, జిల్లా నాయకులు సంజయ్, కళ్యాణ్, మహేష్, వినోద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, ఉపాధి కల్పించాలి: ఎస్ఎఫ్ఐ

- ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కురవి

ఎస్ఎఫ్ఐ నేరడ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మేయిన్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేరడ గ్రామ కమిటీ సభ్యులు అనంతుల నరేష్ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పిండిపోలు సాగర్, ఇమిడాల వేణు, దిడ్డి నవీన్, ఇటికల సూర్యం, గుండగాని నవీన్ అధిక సంఖ్యలో విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా సామ మల్లారెడ్డి ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్



నల్లగొండలో ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభలలో జిల్లాలో కంబాలపల్లి హైస్కూల్‌లో ఆంగ్లం బోధిస్తున్న సామ మల్లారెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.మురళీకృష్ణ, ఎస్‌కే.యాకూబ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సామ మల్లారెడ్డి ఉపాధ్యాయునిగా నియామకం అయినప్పటి నుండి యూటీఎఫ్‌లో కార్యకర్తగా, మండల బాధ్యులుగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పని చేసి ఉపాధ్యాయుల, విద్యారంగా సమస్యల పరిష్కారంలో ముందున్నారన్నారు. ఎంతో మంది కార్యకర్తలను, నాయకులను తయారుచేశారని తెలిపారు. సామ మల్లారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉపాధ్యాయ, విద్యారంగా సమస్యల పరిష్కారంలో, జిల్లా సంఘాభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్
- కొనుగోలు కేంద్రాల పరిశీలన..

నవతెలంగాణ-గార్ల/బయ్యారం:



కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోనుగోలు కేంద్రాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం గార్ల, బయ్యారం, డోర్నకల్, మండలంలోని పలు గ్రామాలలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేసి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యానికి సంబంధించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాచర్ ఏవిధంగా ఉందని, తనిఖీ చేసి సెంటర్‌కు కేటా యించిన రైస్ మిల్లులకు ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తూ రైస్ మిల్లులకు వేగవంతంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్, ఎవో కె.రామారావు, సొసైటీ సీఈవో సింగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం..



- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- సీపీఐ(ఎం) పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

దేశంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ మండల నూతన కార్యాలయాన్ని మంగళవారంప్రారంభించారు. ఈసందర్భంగా జల్లే జయరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, బడా పెట్టుబడిదారులకు ప్రజాధనాన్ని దోచిపెడు తుందన్నారు. దేశంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని, దేశంలో నిరుద్యోగం పెరిగి యువతీయువకులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కులాల, మాతాల మధ్యలో గందరగోళం సృష్టిస్తూ, భారత ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం శాఖా మంత్రి అమిత్‌షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని, భారత రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే ప్రధానమంత్రి వెంటనే స్పందించి హోంమంత్రి అమిత్‌షా పై ఎస్సీ ,ఎస్టీ కేసు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అయినప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో నిరంతరం సీపీఐ(ఎం) పార్టీ కార్మికుల, రైతుల, ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని, రాబోయే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్‌రెడ్డి, చాగంటి కిషన్, మొడెం వెంకటేశ్వర్లు, కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర , పొన్నాల జ్యోతి , జాటోతు వెంకన్న, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, చంద వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శులు ఆవుల వెంకన్న, మాద శ్రీనివాస్, ముద్రకోల శ్రీను, పార్టీ సభ్యులు పుట్ట ముత్తయ్య, గుగులోతు కేశ్య, తులసీ, మొగ్గ శేఖర్, ముద్రకోల సారయ్య, గంజి సంజీవరెడ్డి, మల్లెపాక యాకయ్య, ఎస్‌కే. యాకూబ్ పాషా ఎస్‌కే.అమీర్, యాకమ్మ , సరిత, సుగుణమ్మ, మునిత బూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

ఇచ్చిన హామీలను అమలుపరచడంలో ప్రభుత్వాలు విఫలం..

- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో, పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వాటిని పరిష్క రించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నేడు దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఎన్నిక ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజల్లో ఉన్మాదాన్ని రెచ్చగొట్టుతూ కాలయాపన చేస్తూ దేశాన్ని అప్పులపాలు చేస్తున్నది ఆవేదన వ్యక్తం చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, ఉపాధి కల్పన, పెన్షన్స్, రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ వాగ్దానాలు విస్మరించడం సరికాదని, తక్షణమే అమలు చేయాలన్నారు. లేనిఎడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. ఈకార్యకమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, బాబుగౌడ్, పుల్లన్న, నరసన్న, ఉప్పలయ్య, ఎల్లయ్య, వీరయ్య, ఏకాంతం, వెంకన్న తోటశ్రీను, దండంపల్లి కొమురయ్యలు పాల్గొన్నారు.

హస్తం పార్టీకి నేస్తంగా 'రామారావు'..

- నామినేట్ పదవీ దక్కేనా..!
- కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా నిలిచిన ధనియాకుల
- ఈసారైన అధిష్టానం కరుణించేనా..?

నవతెలంగాణ-గార్ల:





కాంగ్రెస్ పార్టీ ద్వారానే బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నాటి నుండి నేటి వరకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకుడు ధనియాకుల రామారావు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన బీసీ యాదవ సామాజిక కులానికి చెందిన ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం 1998 లో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా, 2001లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2017-18 వరకు ఇల్లందు ఎ-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారు. 2019 నుండి నేటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా అనునిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను తనదైన శైలిలో నడిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాక జరిగిన సర్పంచ్ ఎన్నికలలో వామపక్షాలకు కంచుకోటగా ఉన్న ఉమ్మడి గోపాలపురం పంచాయతీలో అధిక మెజారిటీతో, ఆతరువాత ఎంపీటీసీగా తన సతీమణి ధనియాకుల రాజకుమారిని గెలిపించుకొని ఈప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని పార్టీగా నిలిపారు. ఆతరువాత 2014, 2024 లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయఢంకా మోగించడంలో మెజార్టీ ఓట్లు సాధించి నాడు మాజీ ఎమ్మెల్యే హరి ప్రియా గెలుపు, మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పొరిక బలరాం నాయక్ గెలుపు నకు ఎనలేని కృషి చేసి పార్టీ అధిష్టానం దృష్టిలో నిలిచి బెరా అనిపించుకున్నారు. గార్ల మండలానికి అధిక మెజార్టీ ఓట్లు సాధించి పార్టీ అధిష్టానం దృష్టిలో నిలిచాడు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసే క్రమంలో ప్రభుత్వం ఉందని ప్రజలు, పార్టీ నాయకులు భావిస్తున్నారు. రాష్ట్ర గొర్రెల, మేకల సంస్థ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ కొరకు ఖమ్మం జిల్లాలోని యాదవ కుటుంబాలు ఎక్కువ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజ కవర్గం గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామం బీసీ యాదవ వర్గానికి చెందిన ధనియాకుల రామారావుకు సీఎంరేవంత్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యలు దృష్టి సారించి కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా పని చేస్తున్న రామారావు కు నామినేట్ పదవీ కట్టబెట్టి న్యాయం చేయాలని, రాజకీయ పార్టీలకతీతంగా నాయకులు, మండల ప్రజలు, పలు ప్రజా సంఘాలు, పార్టీ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈసారైనా నిజాయితీగా, నిక్కచ్చిగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న రామారావుకు నామినేటేడ్ పదవీ ఇవ్వాలని, అందుకు ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు కృషి చేయాలని విజ్ఞప్తి చేద్దాం.

స్వయం ఉపాధితో ఆదాయం పెంచుకోవాలి

- బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర:



యువత స్వయం ఉపాధితో ఆదాయం పెంచుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేంద్రంలో శ్రీనాగలక్ష్మి స్వీట్స్, బేకరి, బిర్యానీ సెంటర్‌ను నిర్వాహకులు చిలుక రజితభిక్షపతితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, అనపురం రవిగౌడ్, నిమ్మల శ్రీనివాస్, నారాయణ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎంపీ పోరిక బలరాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎంపీ బలరాంనాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుణ్ని ప్రార్థించారు. నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ మంచి జరగాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా నూతనోత్సాహంతో అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్



దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. హెచ్ఎంపై మూక దాడి, మతోన్మాదుల ఆటవిక చర్యలను ఖండించాలని కోరుతూ మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం ఎదుట కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈకార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. తక్షణమే పాఠశాలపై ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, చేపూరి గణేష్, షేక్.ఖాదర్, బాబాశేషం, ప్రశాంత్, బోయపోతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ 17వ వార్డు పరిధిలో. ఉన్నటువంటి. హిందూ స్మశాన వాటికలోఉన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తోట యాకయ్యలు డిమాండ్. చేశారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. తక్షణమే డివిజన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కూడా సమస్యలపై దృష్టి పెట్టాలని, లేనిఎడల. ప్రజల్ని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో చిగురుపాటి రమేష్. ఉపేందర్, బోనగిరి దేవేందర్, బండారి వెంకటేష్, అంగోతు గోపాల్, ఎస్‌కే.ముస్తఫా, అన్వేష్, రమేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

తొర్రూరులో గంజాయి కలకలం..!

- యువతను ఆకర్షిస్తున్న గంజాయి మత్తు
- పోలీసుల అదుపులో యువకులు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో గంజాయి కలకలం రేపుతుంది. కొంతమంది యువకులు గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో కొందరు యువకులను పోలీసులు సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయి ఎక్కడినుండి వస్తుంది..? ఎవరెవరు సరఫరా చేస్తున్నారు..? దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు..? ఎంతకాలంగా ఈవ్యవహారం సాగుతుందోన్న కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా తొర్రూరు ప్రాంతంలో గత కొంతకాలంగా గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని తెలుస్తుంది. ఈగంజాయి మత్తులో పడి యువత నిర్వీర్యం అవుతుంది. గతంలో కూడా పోలీసులు కొంతమంది యువకులను అదుపులోకి తీసుకొని విచారించిన సంఘటనలు ఉన్నాయి. గతంలో పోలీసులు కేసు నమోదు చేయకుండా యువకులను విచారించి వదిలి వేసినట్లు తెలుస్తుంది.

వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ -మరిపెడ



ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ సెంటర్‌లో సిబ్బంది సన్న బియ్యం పేరుతో రేషన్ డీలర్ల వద్ద కింటాకు ఇంత రేటు చొప్పన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తహసీల్దార్ దొడ్డవరపు సైదులు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో స్టాకు పరిశీలించారు. సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడినా, చేతివాటం ప్రదర్శించిన చర్యలు తప్పవని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

మున్సిపల్ డ్రైవర్లకు అవార్డుల ప్రధానం..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో 2021, 2022 సంవత్సరాలకుగాను ఉత్తమ డ్రైవర్లుగా ఎంపిక చేసిన 16 మంది డ్రైవర్లకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అవార్డులు అందజేశారు. ఈకార్య క్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, శానిటరి ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, రాజేష్, ఎఫ్-1సెక్షన్ శ్రీనివాస్, వేహికిల్ ఇన్‌ఛార్జ్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చత్తీస్‌ఘడ్‌లో జరిగే క్రీడలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-కురవి

జనవరి 2 2025 నుండి జనవరి 6వ తేదీ వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జరిగే ఎస్‌జీఎఫ్ఐ నేషనల్ కురాష్ అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ నేరడ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈసందర్భంగా ఎల్.చేరన్, డి.బన్నీ ఎల్.సుశాంత్, బి.శ్రీకాంత్‌లను ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ ఐ.సురేష్‌లు అభినందించారు.



తిలక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న బోయినపల్లి దేవేందర్‌రావు



విలేకరి తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న భూపాలపల్లి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నవతెలంగాణ దినపత్రిక వరంగల్ రీజినల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు



తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న భూపాలపల్లి స్టాఫ్‌రిపోర్టర్ సతీష్, నర్సంపేట నియోజకవర్గ విలేకరి అశోక్, మేనేజర్ దేవేందర్‌రావు



తిలక్ ఇంటి వద్ద నవతెలంగాణ దినపత్రిక సిబ్బంది, విలేకరులు





తిలక్ కొడుకును పరామర్శిస్తున్న బందు సాయిలు, దేవేందర్‌రావు



విలేకరి తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న టీడబ్ల్యుజేఎఫ్, టీయూడబ్ల్యుజే, ఐజేయు నాయకులు పలు జర్నలిస్టు సంఘాల నాయకులు



విలేకరి తిలక్ మృతదేహానికి పూలమాల వేస్తున్న టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టీయూడబ్ల్యుజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలిపెల్లి మధు, టీయూడబ్ల్యుజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్





జీవంజీ దీప్తికి మెగాస్టార్ చిరంజీవి సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడకు చెందిన తెలంగాణ అథ్లెట్ జీవాంజి దీప్తిని మంగళవారం ప్రముఖ సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి సన్మానించారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో జీవాంజిదీప్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లెల గోపీచంద్, చాముండేశ్వరీనాథ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవాంజి దీప్తి ప్రతిభకు తగిన గుర్తింపు లభించిందని చిరంజీవి వ్యాఖ్యానించారు. పారాలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించి తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టిందని ఆయన వ్యాఖ్యానించారు.





సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి

తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి సూచించారు. మండలంలోని ఏనుగల్ ఎస్సీ కాలనీలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ, వీధి దీపాల సమస్య అధికంగా ఉందని కాలనీ వాసులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామంలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఎం కష్ణమూర్తి, రెవెన్యూ ఆర్ఐ మంద భారతి, పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ రాకేష్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవికుమార్ స్థానికులు పాల్గొన్నారు.



హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న హనుమాన్ టెంపుల్(ఆంజనేయ స్వామి గుడిలో) భక్తులు సౌకర్యార్థం బెంచిలు ఏర్పాటు చేశారు. హనుమాన్ సేవా సమితి వర్ధన్నపేట కమిటీ ఆధ్వర్యంలో గుడిలో బెంచి ఏర్పాటు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితీ సభ్యులు రాయిని నరేందర్, ఆకుల మనోజ్, ఆరెల్లి నాగార్జున,ఆవుల ప్రవీణ్, వడ్లకొండ మణిదీప్, మర్రిపుడగల శ్రీను,మేకల సునీల్,పెద్దురి సత్యం, పూజారి రాజు,సూత్రపు జితేందర్, వష్కర్ల శేఖర్, గోధుమల విక్రమ్, గుడిబొయిన కిరణ్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవులపల్లి చలపతిరావు ఇటీవల బైక్ అదుపు తప్పి కిందపడటంతో గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దబ్బెట నరసయ్య, బూత్ కన్వీనర్ గాదుడుల రవి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

ఎంపీడీఓ 'భారతి' దైవదినం ప్రజాసేవ

- గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం
- తోటి ఉద్యోగులతో విడదీయలేని ఆత్మీయత ఆమె సొంతం

నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపూర్ ఎంపీడీవో ఈగల భారతి మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది బాధాతప్తకు లోనయ్యారు. మండల అధికారిగా ఈగల భారతి 31ఏండ్లుగా పంచాయతీరాజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత 11 నెలలుగా ఖానాపురం ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా పూర్తి చేసి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఎంపీడీవో భారతిని మాజీ ప్రజాప్రతి నిధులు, అధికారులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీడీవో భారతి మాట్లాడుతూ 31ఏండ్లుగా ప్రజాసేవలో అధికారిక పని చేసిన తాను ఉద్యోగ విరమణ పొందడం ఒక మరువలేని ఘట్టం అని భావోద్యానికి గురయ్యారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ సర్వసాధారణమైనప్పటికీ ఉద్యోగంలో చేసిన సేవ ఎనలేని తృప్తినిచ్చిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో కష్టపడుతుంటారని తెలిపారు. వారి కష్టాల ఫలితంతోనే పంచాయతీరాజ్ శాఖ మండల అధికారులకు ఉన్నతమైన పేరు వస్తుందని వ్యాఖ్యానించారు. కార్యాలయం సిబ్బంది ఎవరి పనిలో వారు నిమగ్నమై



ప్రజలకు సేవలు అందించడంతో పాటు కార్యాలయం ప్రతిష్టను నిలబెట్టడంలో ముందుంటారని వివరించారు. ప్రజా ప్రతినిధులు వారి గ్రామాల అభివద్ధి కోసం పాటు పడుతూ తమకు సహకరించడం సంతోషకరమన్నారు. ఉద్యోగ సేవ చేయలేకపోవడం అనే విషయాన్ని ఆలోచిస్తే బాధగా అనిపించిన ఆరోగ్య రీత్యా విశ్రాంతి తీసుకోవడం తప్పనిసరిగా మారిందన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అంబటి సునీల్‌రాజ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, నల్లబెల్లి ఎంపీఓ పసరగొండ రవి, మాజీ మండల అధ్యక్షులు వేములపల్లి ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామాలలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న డోన్‌సర్వే సమర్ధవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూజీడి ఏర్పాటు కోసం కన్సల్టెంట్‌లు ఎన్‌కే బిల్డ్ కాన్ శుభ్ కన్సల్టెంట్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించేందుకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్‌కు సర్వే తీరును వివరిస్తూ వరంగల్‌లోని 2 ఏరియాల్లో హనుమకొండలోని 5 ప్రాంతాలలో సర్వేను పూర్తి చేయాల్సి ఉందని మూడు జోన్లలో సర్వే పూర్తి అయ్యిందని తెలుపగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే నిర్వహించే ప్రాంతాలలో బల్దియాకు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ ప్రైవేటు భూములను గుర్తించి భూ సేకరణకు గల అవకాశాలు పరిశీలించాలన్నారు. నాగారం, భద్రకాళి, హసన్‌పర్తి, కోట చెరువుల ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికంగా ఉన్న పరిస్థితులు నివేదించాలని



మార్చిలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో డ్రైన్ సర్వేను వారం లోగా పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,ఈఈ మహేందర్, సంతోష్‌బాబు, ఏసీపీ ఏర్షాధ్, రజిత, డీఈ కార్తీక్ రెడ్డి, రవి కిరణ్, శ్యామ్ మోహన్‌తో పాటు కన్సల్టెంట్ ప్రతినిధులు సందీప్ తివారీ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

సంక్షేమ పథకాలను అమలు చేసి అర్హులకు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని చింతనెక్కొండలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేలా పని చేయాలని శ్రీనివాస్‌నాయక్ అధికారులను కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత,



సీనియర్ నాయకులు రామచందర్‌రావు, గురువారావు, నాయకులు దెబ్బేట నరసయ్య, వంగ సాయిలు, రవి, గణేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోకల శంకర్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-నెల్లికుదురు

మృతిచెందిన కుటుంబాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ సందర్శించి పరామర్శించారు. మంగళవారం మండలంలోని బంజర గ్రామానికి చెందిన గుండెపాక వీరమ్మ మృతిచెందగా మంగళవారం ఆమె పార్థీవ దేహానికి పూలమాలవేసి సంతాపం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బంజర గ్రామంలో గుండేపాక నర్సయ్య తల్లి గుండెపాక వీరమ్మ మృతిచెందగా కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆకుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సీపీఐ(ఎం) నెల్లికుదురు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, బంజర మాజీ సర్పంచ్ నెలకుర్తి వెంకటరెడ్డి, నరసయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ స్వామి నాయక్ మృతి..

నాయకుల పరామర్శ..



నవతెలంగాణ-కురవి

కురవి మండలం రేకుల తండా గ్రామపంచాయతీలో కురవి ఉమ్మడి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ మండల సీనియర్ నాయకులు గుగులోతు స్వామి నాయక్ అకాల మరణాన్ని తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, బజ్జూరి పిచ్చిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట లాలయ్య, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ అంబటి వీరభద్రంగౌడ్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ కురవి మండల ఉపాధ్యక్షులు బాలగానీ శ్రీనివాస్ రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ లాలా కురవి వీరభద్ర స్వామి దేవస్థాన ధర్మకర్త చిన్నం గణేష్ కురవి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు బాదే వీరభద్రంలు స్వామినాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్‌హెచ్‌వో బొలగాని సతీష్



నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో ముందుకుసాగాలని అదే క్రమంలో మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మరిపెడ ఎస్‌హెచ్‌వో బొలగాని సతీష్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని గ్లోబల్ ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బెన్ని ఆధ్వర్యంలో నిర్వహించిన సోషల్ అవేర్‌నెస్ కార్యక్రమానికి కరస్పాండెంట్లు జరుపుల కాలునాయక్, షేక్.అఫ్జల్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ సమాజంలో చాలా అసాంఘీక శక్తులు టీనేజర్స్‌ను చెడు వైపునకు మళ్లించేందుకు చూస్తాయని, వాటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన చదువుని అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం 31 డిసెంబర్ సందర్భంగా పలు సూచనలు చేసి విద్యార్థినులను అభినందించారు. ఈకార్యక్రమంలో భోధన, భోధనేత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలి

వైద్య ఆరోగ్య శాఖాధికారి మురళీధర్



నవతెలంగాణ -మరిపెడ

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని, తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ నుండి క్రమం తప్పకుండా రక్త నమూనాలను పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో నమోదయ్యే విధంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రతి బుధ, శనివారాలలో క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చి వివరాలను ఆన్‌లైన్‌లో తప్పకుండా నమోదు చేయాలన్నారు. అనంతరం రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ స్వామి, సూపర్‌వైజర్లు కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మీ మాధవీ, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి హద్దు మీరితే చర్యలు

ఎస్సై మురళీధర్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



డిసెంబర్ 31 కదా అని హద్దు మీరి మద్యం సేవించి, రోడ్ల మీద వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని కేసముద్రం ఎస్సై మురళీధర్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్న ఎక్కువ వ్యక్తులు గుమ్మి గూడటం, గుంపులు,గుంపులుగా నడి రోడ్డుపై కేక్‌లు కోసి అల్లర్లు చేయడం, డీజే సౌండ్‌లతో అర్ధ రాత్రి ఆరు బయట వేడుకలు జరిపితే చర్యలుంటాయన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఎస్సై మురళీధర్‌రాజ్ మండల ప్రజలకు సూచించారు.

డ్రైనేజీ కాలువకు శంకుస్థాపన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం

నవతెలంగాణ-కురవి



కంచర్లగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ స్కీంలో సాంక్షన్ అయిన సీసీ సైడ్ డ్రైనేజీ కాలువను మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, ఓయూ జేఏసీ రాష్ట్ర నాయకులు మాలోతు రవికుమార్, కంచర్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్, బస్వ విష్ణు, మాలోతు బావుసింగ్, బానోతు శివలాల్, భూక్యా రమేష్, బోడ సిద్దు, బానోతు వీరన్న బాధావత్ రాము స్వామి, సుమన్, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ డ్రైవర్స్‌కు కనీస వేతనం అమలు చేయాలి

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



రైస్ మిల్ డ్రైవర్లకు కనీస వేతనం అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ ఏరియా పరిధిలోని గత ఆరు రోజులుగా రా రైస్ మిల్లు డ్రైవర్స్ వేతనాల పెంపు కోసం సమ్మె నిర్వహిస్తున్నారని, యజమానుల పిలుపుతో మంగళవారం తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో జరిగిన చర్చలు విఫలమైన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కనీస వేతనం అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అన్ని రకాల ధరలు ఆకాశాన్నింటి కార్మికులు వారి కుటుంబాలు ఖర్చుల భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రారైస్ మిల్ యజమానులు సానుకూలంగా ఆలోచించి వేతనాలను పెంచాలని కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ప్రతి కార్మికుడికి రూ.26 వేలు జీతం ఇవ్వాలని, సామాజిక భద్రత కింద తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ అండ్ మిల్లు డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు యాకయ్య ప్రధాన కార్యదర్శి బాలు, కార్యవర్గ సభ్యులు శ్రీను, వెంకన్న, అనిల్, భాష, శివ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి



తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్

నవతెలంగాణ-గూడూరు

జనవరి 3న జరగనున్న ఆదివాసీ మహబూబాబాద్ జిల్లా సన్నాహక సమావేశాన్ని గూడూరు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఇట్టి సమావేశాన్ని అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ ఉన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని హక్కులు, చట్టాలు జీవో నెంబర్ 3, చట్ట రూపం అమలు 1/59, 1/70, పీసా చట్టం పకడ్బంధీ విషయంపై సన్నాహక సమావేశంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ గూడూరు మండలంలోని గిరిజనేతరులు, షెడ్యూల్ ఏరియాలని, గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాల ఏజెన్సీ జాబితా నుండి తొలగించాలని, ముమ్మరంగ ప్రయత్నం చేస్తున్న సందర్భంలో షెడ్యూల్ ఏజెన్సీ ఏరియా మండల రక్షణ కోసం భవిష్యత్తు కార్యాచరణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో వివిధ ఆదివాసీ గ్రామాల పీసా మొబలైజర్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, దొర, పటేల్, వివిధ పార్టీల గ్రామ పెద్దలు, మహిళా యువజన విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వర్‌రావు, జిల్లా జేఏసీ చైర్మన్ దొర కొట్టే ముఖర్జీ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు తాటి సునీల్‌లు పాల్గొన్నారు.

బీకునాయక్ సేవలు మరువలేనివి..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



ఉమ్మడి వెలికట్ట మాజీ ఎంపీటీసీ, పెద్ద మంగ్యతండా నాయకులు జాటోతు బీకునాయక్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బీకునాయక్ మొదటి వర్ధంతి సందర్భంగా పెద్ద మంగ్య తండాలో ఆయన కుమారులు జాటోతు రాజారాం-స్వరూప, జాటోతు తుకారం-విజయల ఆధ్వర్యంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని బీకునాయక్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ బీకునాయక్ ఉమ్మడి వెలకట్ట అభివృద్ధికి కృషి చేశాడని, ఆయన చేసిన సేవలను స్థానికులు మరువలేరని గుర్తు చేశారు. ఎంపీటీసీగా ఉమ్మడి గ్రామాన్ని అభివృద్ధి చేశాడన్నారు. కుటుంబ సభ్యులు భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, ఆగ్రామ మాజీ సర్పంచ్ జాటోతు శారద రమేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వర్‌రావు, గాంధీనాయక్, కాలునాయక్, కుర్ర శ్రీనివాస్, ఎస్‌కే.అంకూస్, బత్తుల యాకయ్య, జనార్ధన్ రాజు, రాయిశెట్టి వెంకన్న, స్వామినాయక్, జాటోతు సురేష్, కుటుంబ సభ్యులు జాటోతు టీకు నాయక్, ధరావత్ సుజాత రామచందర్, గుగులోతు సునీత నెహ్రూనాయక్, ప్రతాప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-గార్ల:

పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన నాడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో అసంఘం మండల అధ్యక్షులు అలువాల రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర చట్టసభల్లో అవకాశం కలిగిన నాడే రాజకీయంగా ఎదిగినట్లని అందుకు మానుకోట జిల్లా కేంద్రంలో పద్మశాలీలకు టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి పద్మశాలీల ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు. పద్మశాలిలకు రేషన్ కార్డులు, పెన్షన్‌లు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పద్మశాలీల అభ్యున్నతి కోసం సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరిలో చైతన్యం కలిగి ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కోర్టు ఏజీపీ తాటిపాముల సునీత, జిల్లా, మండల నాయకులు పురుషోత్తం, కె.ఉత్తరయ్య, వి.రవీందర్, నరసయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీను, సత్యనారాయణ, వీరభద్రం, నాగరాజు, కృష్ణ, సర్వేష్, సుందర్, హుస్సేన్, భారతి, అలువాల సత్యవతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక శాస్త్ర మండల స్థాయి ప్రతిభ పోటీలు..

నవతెలంగాణ -మరిపెడ

సాంఘిక శాస్త్ర ఫోరమ్ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష మరిపెడ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈకార్యక్రమానికి కన్వీనర్‌గా దోమకొండ శ్రీశైలం ముఖ్య అతిథిగా, గౌరవ మండల విద్యాధికారి గాదె అనితాదేవి, మండలంలోని వివిధ పాఠశాలల నుండి సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈపోటీ పరీక్షలో ప్రథమ స్థానం జి.సాయి, మోడల్ స్కూల్ మరిపెడకు, ద్వితీయ స్థానం ఎస్. దామోదర్ మరిపెడకు ఇంగ్లీష్ మడియంలో, తెలుగు మీడియంలో మొదటి స్థానం జి.శ్రీకాంత్, ద్వితీయ స్థానం జి.రిషిత కేజీబీవీ మరిపెడకు వచ్చాయి. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పోటీ సర్వ సాధారణమని ఎవరుకూడా నిరుత్సాహపడరాదన్నారు.

వైభవంగా ఆంజనేయ స్వామి ఇరుముడి

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని రామాలయంలో మంగళవారం వైభవంగా ఆంజనేయ స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఎంతో నిష్ఠతో మాల ధరించి, 41 రోజుల పాటు దీక్షలో ఉంటున్నారు. మాలధారణ చేసి, స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయన్న నమ్మకంతో ప్రతి సంవత్సరం హనుమాన్ మాలను ధరించి, జగిత్యాల జిల్లా కొండగట్టు క్షేత్రానికి వెళ్ళి ఇరుముడి సమర్పిస్తున్నారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు భూక్య నరేష్, బానోతు రాము, భూక్య రవి, అంగోతు సునీల్, బానోతు వీరన్న, నర్సింగ్, చిరంజీవి, గుగులోతు సురేష్, నరేష్, రామాలయం కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు వైఎస్.ధరావత్ నాగు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ మండల అధ్యక్షుడిగా చింత వెంకన్న నియామకం

నవతెలంగాణ -మరిపెడ

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంజేఎఫ్ మరిపెడ మండల అధ్యక్షులుగా చింత వెంకన్నను నియమించడం జరిగింది. ఈమేరకు నియామక పత్రం మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ. సీనియర్ జర్నలిస్ట్ జిన్నా లచ్చయ్య, వంకాయలపాటి తిరుమలరావుల చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మరిపెడ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్, మరిపెడ మండల జర్నలిస్ట్‌లు భాష్పంగు సోమన్న మాదిగ, భాష్పంగు, వెంకన్న మాదిగ, తప్పెట్ల ఉపేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.





సైబర్ నేరాలపై అవగాహన

ఎస్సై రియాజ్‌పాషాకు సన్మానం..

నవతెలంగాణ-గార్ల:

నిరంతరం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా ప్రజలను కోరారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామం సుందరయ్య కాలనీలో సైబర్ నేరాలపై పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్‌కు గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ఫోన్ లకు మెసేజ్ లు, వాట్సాప్ లో మెసేజ్‌ల లింక్‌లు వస్తే వాటిని క్లిక్ చేయవద్దని, అలా చేస్తే ఆఫోన్ నెంబర్‌తో లింకు ఉన్న బ్యాంకు ఖాతా ఖాళీ అయి సైబర్ నేరగాళ్ల చేతిలోకి డబ్బులు వెళ్లిపోతాయని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయామని గుర్తించిన వెంటనే సైబర్ నేరగాళ్ల క్రైమ్ ఫిర్యాదు 1930 నెంబర్‌కు వెంటనే ఫిర్యాదు చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్ లో సంప్రదించాలన్నారు. అనంతరం సీపీఐ(ఎం) డివైఎఫ్ఐ, రెడ్ స్టార్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి నూతన ఎస్సై రియాజ్‌పాషాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది సుధాకర్, హన్మంతు, నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, వి.కొండయ్య, వి.పద్మ వి.సురేష్, కొండయ్య, సీహెచ్. ఉపేందర్, వి.వసంత, ఎం.శైలజ, గ్రామస్తులు డి.వెంకన్న, డి.శ్రీనివాస్, ఎం.లాలు, యాదమ్మ తదితరులు ఉన్నారు.

పట్టణ ప్రజలకు భగీరథ కష్టాలు..!

లీక్ అవుతున్న పైపులు..



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3 వార్డుల్లో సిద్ధార్థ స్కూల్ మేయిన్ ప్రహరీ గోడను ఆనుకుని గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పైపులు లీకై, మురుగునీరు పారుతున్నా మున్సిపల్ అధికారులు కాని, మిషన్ భగీరథ అధికారులు గాని పట్టించుకోవటం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మేయిన్ రోడ్డుపై నీరు నిలవడంతో వేగంగా వెళ్లి ఆటోలు, బైక్స్, ట్రాక్టర్స్, బస్సులు ఇతర వాహనాలు మురుగునీరు చిమ్ముకుంటూ వెళుంటే ప్రతి రోజూ పాఠశాలలకు నడుచుకుంటూ వెళ్లే పిల్లలు, బాటసారుల మీద పడుతున్నాయని అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపించారు. పలు ఇండ్లలోనుండి మురుగునీరు నేరుగా రోడ్డుపైకి వస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. తొర్రూర్ నుండి కంటాయపాలెం గ్రామానికి పోవు మిషన్ భగీరథ పైపు లైన్ ప్లాట్ ఫామ్‌కి గత కొన్ని రోజులుగా లీక్ అవుతున్న అటువైపు అధికారులు చూసిన దాఖలాలు లేవన్నారు. మంచినీటి పైపులైన్‌లోకి మురుగు నీరు చేరితే మంచినీరు తాగే ప్రజల పరిస్థితి ఏంటో ఆలోచించాలని, శానిటేషన్ పనులైన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలపై సరైన భాధ్యత, పర్యవేక్షణ లేని అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈసమస్యను పరిష్కరించాలని ఆయా అవార్డుల ప్రజలు కోరుతున్నారు.

గూడూరులో.. డ్రంక్ అండ్ డ్రైవ్



నవతెలంగాణ-గూడూరు

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ముందస్తుగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలో మంగళవారం రాత్రి సీఐ బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు పలు సూచనలు ఇచ్చారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. హెచ్చరించారు.

రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు..

గ్రామ సభలో తహసీల్దార్ డి.సైదులు

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం పౌరుల హక్కు అని, భారత రాజ్యాంగంలో పౌరుల కోసం బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు రూపొందించాలని మరిపెడ తహసీల్దార్ డి.సైదులు అన్నారు. మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం అబ్బయిపాలెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంపై పౌరులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత రాజ్యాంగంలో పౌరుల కోసం పొందుపరచిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీహక్కుగా భావించాలని తెలియజేశారు. అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వస్తే చట్టపరిధిలో న్యాయం చేస్తామన్నారు. ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని, ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీస్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఆర్.శరత్ చంద్ర, ఎఎస్సై హనుమంతు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ల అధ్యక్షులు గుర్రాల రాములు, అబ్బాయిపాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం జనవరి 01, 2025
www.navatelangana.com


తిలక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న బోయినపల్లి దేవేందర్‌రావు


విలేకరి తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న భూపాలపల్లి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నవతెలంగాణ దినపత్రిక వరంగల్ రీజినల్ మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు


తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న భూపాలపల్లి స్టాఫ్‌రిపోర్టర్ సతీష్, నర్సంపేట నియోజకవర్గ విలేకరి అశోక్, మేనేజర్ దేవేందర్‌రావు


తిలక్ ఇంటి వద్ద నవతెలంగాణ దినపత్రిక సిబ్బంది, విలేకరులు




తిలక్ కొడుకును పరామర్శిస్తున్న బందు సాయిలు, దేవేందర్‌రావు


విలేకరి తిలక్ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న టీడబ్ల్యుజేఎఫ్, టీయూడబ్ల్యుజే, ఐజేయు నాయకులు పలు జర్నలిస్టు సంఘాల నాయకులు


విలేకరి తిలక్ మృతదేహానికి పూలమాల వేస్తున్న టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టీయూడబ్ల్యుజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలిపెల్లి మధు, టీయూడబ్ల్యుజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లెనిన్



